కావలెను

బిడ్డలకు, జబ్బుపడినవారికి పనికివచ్చు పేరొందిన మా యింటియన్ బ్రాన్డే "సాధన-ఫుడ్" అమ్ముటకు యేజంట్లు, స్టాకిస్టులు కావలెను.

J. SMITH & CO,
Ayurvedic Chemists,
Dacca (Bengal.)

ఆంధ్రపత్రిక.

316288

మీరు మెట్రిక్యులేట్‌లు-కాదా! కానిచో

మెట్రిక్యులేషన్ S.S.L.C. పరీక్షలకు క్లాసులోను, పోస్టుద్వారాను, గ్యారంటీ దాంపుత్రింద ప్రత్యేక చదువు చెప్పబడును. ఇంటివద్దనే ఏర్పరచిన విధ సరే.

ప్రిన్సిపాల్, సెంట్రలు స్టూడెంట్ యస్ కాలేజి,
అరండలుపేట, గుంటూరు.

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. TUESDAY. 24th July, 1945. No. 96. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

జర్మనీచెల్లించవలసిన యుద్ధనష్టపరిహారం

66,00 కోట్ల రూపాయలు అని సూచన: నాయకత్రయ సమావేశంలో వాటాల నిర్ణయం

జపాను లొంగుబాటు విషయమై త్వరలో ప్రకటన: టర్కీ-రష్యా సంబంధాలను గురించి కూడా చర్చ?

లండన్, జూలై 22: నాయకత్రయం త్వరలోనే జపాన్‌ను రవ్వి చదవచ్చునని వినవస్తోంది. జపాన్‌పై జరిపే యుద్ధం విషయమై ముగ్గురునాయకులూ త్వరలోనే ఏదో ఒకప్రకటన చేయవచ్చునని అమెరికాలో అనుకొంటున్నారు. జపాన్‌వారు బేషరతుగా లొంగిపోవడానికి షరతులేమిటో కూడా ఆ ప్రకటనలో ఉంటాయని భావిస్తున్నారు.

ముగ్గురు నాయకులతోనూ పోట్స్‌డామ్ జిల్లాలో సైనిక రాయబారవర్గాలు ప్రస్తుతం నాయకులతో సంప్రతింపులు సాగిస్తున్నవన్న వార్త ఇటువంటి ప్రకటన వెలువడ వచ్చునన్నదేగుర్తు అవకాశం కలిగిస్తున్నది. అయితే ఈ వూహాను బలపరిచే వార్త బర్లిన్‌నుంచి మాత్రం ఇంతవరకూ ఏమీ రాలేదు.

ప్రాచ్యయుద్ధం విషయమే ప్రధానాంశం

నాయకత్రయం చర్చించే అంశాలలో ప్రాచ్యయుద్ధం విషయం ప్రధానంగా ఉంటుందనడంలో సందేహం లేదనీ, జపానుపై యుద్ధం జరిపే విషయంలో నాయకులలో విభేదాలకంటే సామరస్యమే అధికంగా ఉన్నట్లు కనపడుతోందని ఇవ్వాళ 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక వ్రాసింది.

జర్మనీ చెల్లించవలసిన నష్టపరిహారాలు

నాయకత్రయం నేడు మళ్ళీ సమావేశమైనప్పుడు జర్మనీ చెల్లించవలసిన నష్టపరిహారాల విషయం చర్చకు వచ్చవుంటుందని వినికిడి. స్టాలిన్, ట్రూమన్, చర్చిలు నేటి మధ్యాహ్నం మళ్లీ సమావేశమైనారన్న వార్తా నష్టపరిహారాల విషయంలో మాస్కోలోని నష్టపరిహారాల సంఘంవారు ఒక ఒడంబడికకు వచ్చారన్న వార్తా, నాయకత్రయ సమావేశంలో ఈ విషయం ప్రస్తుతం చర్చలో ఉన్నదనీ వాషింగ్టన్‌నుంచి వచ్చిన వార్తా ఒక్కసారి వచ్చాయి.

యుద్ధ నష్టాలకు జర్మనీ వస్తుసాధనాలు చెల్లించవలసిన పరిహారాలను బ్రిటన్, అమెరికా, రష్యాలు ఏవిధంగా పంచుకోవాలో ఆ ఒడంబడిక నిర్వచిస్తున్నది. ఇదివరకు ప్రకటితమైన ప్రకారం కాక, ఈ ఒడంబడిక ప్రకారం నూటికి 56 వంతుల పరిహారాలు రష్యాకూ, బ్రిటన్, అమెరికాలకు చెరి 22 వంతుల పరిహారాలూ ముడతాయి.

పరిహారాలూ వస్తుసాధనాలూ తీసికొంటారు కనకనున్నూ ఆయావస్తువుల విలువ మారుతూ ఉంటుంది కనుకనున్నూ పరిహారాలు మొత్తం ఇంతా అని చెప్పడానికి వీలులేదు. ఐతే, తరచుగా వినవస్తున్న సంఖ్య 66 వందల కోట్ల రూపాయిలు. ఈ మొత్తాన్ని వస్తుసాధనాలా 5 ఏండ్లలో చెల్లించాలి.

మాస్కోలోని పరిహారసంఘంవారు ఏ దేశానికి ఎంత పరిహారం ఎప్పుడు ముట్టిందీ, చేరి; 22; 22 నిమ్పత్తి సరిగా ఉన్నదీ లేనిదీ సరిచూస్తూ ఉంటారు. ఈ సంఘం యాల్టా ఒడంబడిక ప్రకారం ఏర్పడినది. అమెరికాకంటే బ్రిటన్‌కే ఎక్కువ నష్టం కలిగినప్పటికీ పరిహారాలు

జర్మనీవద్ద 500 కోట్ల పౌన్లు నష్టపరిహారం

వాషింగుటన్, జూలై 22: యాల్టాలోనాయకత్రయసమావేశం జరిగినప్పుడు, జర్మనీవద్ద 500 కోట్ల పౌనులు యుద్ధనష్టపరిహారంకింద పుచ్చుకోడానికి బ్రిటన్, అమెరికా, రష్యాలు రహస్య ఒడంబడిక చేసుకున్నట్లు "హెరాల్డ్ ట్రిబ్యూన్" పత్రిక ప్రకటిస్తున్నది. ఈ మొత్తాన్ని జర్మనీ ఐదు సంవత్సరాలలో దఫాలవారీగా చెల్లించవలసి వుంటుందట.

ఈ 500 కోట్ల పౌనులలో 250 కోట్లు రష్యాకు, అమెరికా, బ్రిటనులకు చెరి ఒక వందకోటి పౌనులు మిగత 50 కోట్ల పౌనులు చిన్నరాజ్యాలకు వచ్చేటట్లు ముగ్గురు నాయకులూ ఏర్పాటుచేసుకున్నారని ఈ పత్రిక తెలుపుతున్నది.

ఈ ఒడంబడికకు బ్రిటన్ అమెరికాలు కట్టుబడివుండడం అవసరమని రష్యా ఇష్టపడుతోందని ఇవ్వాళ 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక వ్రాసింది.

జర్మనీ చెల్లించవలసిన నష్టపరిహారాలు

నాయకత్రయం నేడు మళ్ళీ సమావేశమైనప్పుడు జర్మనీ చెల్లించవలసిన నష్టపరిహారాల విషయం చర్చకు వచ్చవుంటుందని వినికిడి. స్టాలిన్, ట్రూమన్, చర్చిలు నేటి మధ్యాహ్నం మళ్లీ సమావేశమైనారన్న వార్తా నష్టపరిహారాల విషయంలో మాస్కోలోని నష్టపరిహారాల సంఘంవారు ఒక ఒడంబడికకు వచ్చారన్న వార్తా, నాయకత్రయ సమావేశంలో ఈ విషయం ప్రస్తుతం చర్చలో ఉన్నదనీ వాషింగ్టన్‌నుంచి వచ్చిన వార్తా ఒక్కసారి వచ్చాయి.

యుద్ధ నష్టాలకు జర్మనీ వస్తుసాధనాలు చెల్లించవలసిన పరిహారాలను బ్రిటన్, అమెరికా, రష్యాలు ఏవిధంగా పంచుకోవాలో ఆ ఒడంబడిక నిర్వచిస్తున్నది. ఇదివరకు ప్రకటితమైన ప్రకారం కాక, ఈ ఒడంబడిక ప్రకారం నూటికి 56 వంతుల పరిహారాలు రష్యాకూ, బ్రిటన్, అమెరికాలకు చెరి 22 వంతుల పరిహారాలూ ముడతాయి.

పరిహారాలూ వస్తుసాధనాలూ తీసికొంటారు కనకనున్నూ ఆయావస్తువుల విలువ మారుతూ ఉంటుంది కనుకనున్నూ పరిహారాలు మొత్తం ఇంతా అని చెప్పడానికి వీలులేదు. ఐతే, తరచుగా వినవస్తున్న సంఖ్య 66 వందల కోట్ల రూపాయిలు. ఈ మొత్తాన్ని వస్తుసాధనాలా 5 ఏండ్లలో చెల్లించాలి.

మాస్కోలోని పరిహారసంఘంవారు ఏ దేశానికి ఎంత పరిహారం ఎప్పుడు ముట్టిందీ, చేరి; 22; 22 నిమ్పత్తి సరిగా ఉన్నదీ లేనిదీ సరిచూస్తూ ఉంటారు. ఈ సంఘం యాల్టా ఒడంబడిక ప్రకారం ఏర్పడినది. అమెరికాకంటే బ్రిటన్‌కే ఎక్కువ నష్టం కలిగినప్పటికీ పరిహారాలు

అనంతపుర కాంగ్రెస్ కొత్తభవనం

స్వాధీనపరచమని జిల్లా అధికారుల ఉత్తర్వు

అనంతపురం, జూలై 22: అనంతపుర కాంగ్రెసు భవనమును ఈ సాయంత్రంలోపుగా జిల్లాపోలీసు సూపరింటెండెంటు యుద్ధాంతం వరకును స్వాధీనపరచవలెనని అనంతపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు యీ ఉదయం జిల్లాకాంగ్రెస్ ఎసెంబ్లీ కార్యదర్శికి డిఫెన్స్ ఆఫ్ ఇండియా 75 (ఏ) రూలు ననుసరించి రిక్విజిషన్ నోటీసు ఇచ్చారు. ఇష్టమైతే అద్దె ఇస్తామని సూచించారు.

ఈ కాంగ్రెసుభవనం కొత్తగా ఈ మధ్యనే కట్టినది. ప్రవేశోత్సవంచేసి గ్రంథాలయం పెట్టేప్రయత్నాలు జరుగుతున్నది. ఇంతలో యీ ఉత్తర్వువచ్చినది. స్థానిక కాంగ్రెసువారులకు ఇది హీరవుగ లేదు.

అమెరిస్థానే బట్లర్ ఇండియా మంత్రి?

లండనులో ఊహలు

లండన్, జూలై 20: ఎన్నికలలో టోరీవర్గాలే గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, ఆ ప్రభుత్వంలో ఇండియా మంత్రిగా అమెరీ ఉండడని ఇక్కడ చాలామంది అంటున్నారు.

ప్రస్తుతం కార్మికశాఖా మంత్రిగా వున్న ఆర్. ఏ. బట్లర్ అమెరిస్థానంలో ఇండియామంత్రి కావచ్చుననికూడా తెలుస్తున్నది.

సిమ్లా సంభాషణలు జరుగుతున్న సమయంలో అమెరీమంత్రి స్థానే లార్డు సాల్‌బరీను ఇకమీద నియమించవచ్చునని కూడా తెలియవచ్చింది. కాని బట్లర్‌కే ఎక్కువ అవకాశం వున్నట్లు తోస్తుంది

లాహోరులో నెహ్రూ ప్రసంగిస్తున్న దృశ్యం

రష్యాటర్కీ దేశాల సంబంధ బాంధవ్యాలు

రష్యాటర్కీ దేశాల సంబంధ బాంధవ్యాల విషయంకూడా పోట్స్‌డామ్ సమావేశంలో చర్చకురావచ్చునని తెలుస్తోంది.

ఇంతకటి యుద్ధానంతరంటర్కీలోచేరిన ఆర్మీనియా ప్రాంతాలను తిరిగి ఇచ్చివేయాలని రష్యా కోరినది, ఈ విషయమై ఆలోచించవలసిందని ఆర్మీనియా జాతీయ సంఘంవారు నాయకత్రయానికి ఒక లేఖ

(2 వ పేజీ చూడుడు)

రాష్ట్రాలలో కాంగ్రెస్ కార్యకలాపం

వివిధ సంఘాలకూ ఆచార్య కృపలానీగారి లేఖ

అలహాబాద్, జూలై 21: రాష్ట్రాలలో ఉన్న కాంగ్రెసు ఉపసంఘాలవారికి కాంగ్రెసు సాధారణ కార్యదర్శి ఆచార్య జె. బి. కృపలానీ ఈ విధముగా ఉత్తరము వ్రాసినాడు.

"వర్కింగ్ కమిటి సభ్యులు బయటికి వచ్చి పని చేస్తూ ఉన్నందువల్ల వివిధ రాష్ట్రాలవారున్నూ తమతమ రాష్ట్రములో సాగించవలసిన పనులను గురించి అధికారరీత్యా తెలియజేయవలసిందని నాకు ఉత్తరాలు వ్రాస్తున్నారు. రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీలున్నూ, అఖిలభారత కాంగ్రెసు కమిటియున్నూ దట్టపు విరుద్ధములు కావనేటంతవరకున్నూ ఇంకొయిటర విధి నిషేధాలు తొలగిపోయేటంతవరకున్నూ కాంగ్రెసు పని యీయీ పద్ధతులమీద సాగించవలసిందని నిర్ణయించడానికి వీలులేదు. స్థానిక పరిస్థితులను అనుసరించి ఆయా రాష్ట్రీయ కాంగ్రెసువారు తమ కార్యక్రమాన్ని నిర్ణయించుకోవలెను. ఏ రాష్ట్రాలలో కాంగ్రెసు కమిటీలను మామూలుగా పని చేసుకోనిస్తారో అక్కడ కాంగ్రెసు సంఘాలవారు పూర్వపు విధానాన్ని అనుసరించి పనిచేయవలెను. కాంగ్రెసు విధానములో మార్పులు చేయడము ఈ నాటి నూతన పరిస్థితులకు అవసరము అయ్యేట్లయితే ఆయామార్పులు ఏ విధముగా చేసుకోవలసిందన్నీ ఇదివరకే నిర్ణయము అయివుంది. కాంగ్రెసు సభ్యుల ఉపసంఘాలు ఎక్కడెక్కడ నియితే ఉన్నవో అక్కడ ఆ ఉపసంఘాల వారు సాయము చేయవచ్చును. అందువల్ల కాంగ్రెసు ఉపసంఘాలు వివిధ రాష్ట్రాలలోనూ ఏర్పడి ఈ కార్యాలయముతో సంబంధము ఉంచుకొని ఈ నాడు పనిచేస్తున్న విధానాన్ని ఇకముందు ఉండవలసిన విధానాన్ని గురించిన్నీ ఏవీ చిక్కులతో ఏవీ యిబ్బందులతో సనిసాగిస్తున్నదీ తెలియజేసినట్లయితే అన్నిపనులూ సక్రమముగా సాగించడానికి వీలు అవుతుంది.

ఈసందర్భములో ఉత్తరాలన్నీ అలహాబాదులో స్వరాజ్యభవనములో ఉన్న కార్యదర్శికి వ్రాయవలెను."

ప్రెంచిసేన సిరియాను ఖాళీచేస్తున్నది

దమాస్కస్, జూలై 22: ఫ్రెంచి సేనలు యీవారాళ్ళ సిరియాలోని అన్ని భాగాలను ఖాళీచేయడం ప్రారంభించాయనీ, వాటి స్థానంలో సిరియన్ సేనలు చేరుకున్నాయనీ యీవ్యవహారం యీ నెలాఖరులోగా ముగియుననిసమాచారం తెలుస్తున్నది.

లెబనాన్ ప్రధాని యం. అబ్దుల్ హమీదుకరామే, విదేశాంగమంత్రి ఫోగోగాన్లు పారిస్‌ఫ్రెంచిసర్కారు నుంచి యిటీవల తిరిగి వచ్చిన సిరియను ప్రధాని విదేశాంగ మంత్రులతో ముఖ్యవిషయాలను సంప్రతించడానికి యీ దినం బీరూటునుండి బయల్దేరారు. ఈ సమావేశం ఉద్దేశ్యం రహస్యంగా నున్నప్పటికీ సిరియను ప్రభుత్వం లెబనాన్ ప్రభుత్వానికి ఏవో ముఖ్య సమాచారాలు తెలుప నున్నదని ఎంచబడుచున్నది.

"జాతీయ ముస్లిము లందరూ కలసి లీగును ప్రతిఘటించాలి"

జిన్నా వైఖరిపై మోమిన్‌నాయకుని ఖండన

పాట్నా, జూలై 19: అబ్దుల్‌కయూం అన్సారీ అఖిలభారత మోమిను మహమ్మదీయ మహాసభకు వైస్ ప్రెసిడెంటును అబ్దుల్‌కయూం అన్సారి గారు సిమ్లాసభను గూర్చి యీలా ప్రకటించారు:—

మహమ్మదీయులందరి తరఫున ప్రాతినిధ్యం వహించగల సంస్థ ముస్లింలీగు ఒక్కటే అని జిన్నాగారు వాదించారు. కాని యిది సత్య అబద్ధం-ఎన్నికలను జరిపి నట్లయితే మహమ్మదీయులలో ఏ పార్టీవారికి ఎంత పబకుంటే ఎంత అభిమానబలం ఉన్నదో స్పష్టమవుతుంది.

మహమ్మదీయులలో అత్యధిక సంఖ్యాకులు మోమినులే. ముస్లిం లీగులో చేరిన వారందరూ ధనికులూ భూస్వాములూ. మోమినులు పేదవారు. ధనికవర్గము వారిచే పీడితులు.

సిమ్లాసభ నాటకం

తెన్నేటివిశ్వనాథంగారివర్ణన

విశాఖపట్నం, జూలై 20: కేంద్రంలో బాధ్య జాతీయప్రభుత్వం లేక అన్నిడిఫెన్స్ ఆఫ్ ఇండియా శాసనం ప్రకారం ఢిల్లీసర్కారుకు లోబడి ఉన్న పక్షం యిక్కడ మనరాష్ట్రంలో మంత్రిపదవి స్వీకరించడం అందర్భము అసంభవము నని తెన్నేటి విశ్వనాథంగారు ఆంధ్రపత్రిక విలేఖరితో ముచ్చటిస్తూ చెప్పారు. జిన్నాగారిని అడ్డుపెట్టుకొని వేవెల్ ఆడిన నాటకమైనా కావచ్చును. వేవెలును నిమిత్తమాత్రం గాపెట్టి బ్రిటిషువారు ఆడించిన నాటకమైనా కావచ్చునని సిమ్లా సభను వర్ణించారు. కళా వెంకట్రావు మొదలైనవారిని ఇంకా జైలులో ఉంచటంలో గాని, నాయకులు కొందరిని విడుదలలో గాని రూలూ, లైనూలేదు. అందరిని విడుదలచేసిన ప్రమాదంలేదు. జాతీయ సమరమనే జ్యోతి ఆరిపోకుండా ఉంచేవారు కీరని విశ్వనాథంగారు చెప్పారు.

ఇండియా స్వాతంత్ర్య విషయిక చర్చ

ఆల్బర్ట్ చాండ్లర్ పూనిక

వాషింగ్టన్, జూలై 21: "ఇండియా భవిష్యద్రాజ్యాంగ విధానాన్ని గురించి నా సహచరులందరున్నూ గమనించేట్లు చేస్తాను. కాంగ్రెస్‌నిస్టోక్ పార్టీవారును ధ్రువపరిచేటందుకు సెనెటు చర్చాసమయములో ఈ విషయాన్ని బయటపెడుతాను" అని సెనెటర్ ఆల్బర్ట్ చాండ్లర్ చెప్పినట్లు రాయిటరు విలేఖరి తెలియజేస్తూన్నాడు.

సెనెటరు చాండ్లర్ ఇండియా విషయములో తన అభిప్రాయాలను తెలియజేసేటంతవరకున్నూ ఉంటానని చెప్పినారు.

రాయలసీమలో తిరిగి క్షామమా?

అనావృష్టికి రైతాంగం దిగులు

హిందూపురం జూలై 21: హిందూపురం సమీపాన గాని, చుట్టుపక్కల అయిదారు తాలూకాలలోగాని ఇంతవరకు వర్షాలు పడలేదు. ఈ ప్రాంతాల ప్రజలు మెట్ట, పంటవల్లనే జీవిస్తారు. ఈ అనావృష్టికి రైతులు భీతి పడిపోతున్నారు. రాయలసీమలో కరువు పనులను సర్కారువారు నిలిపివేశారన్న మాట ఇంకను మరిచిపోకముందే ఈసాలు పంటలన్నీ మళ్లీ ముప్పు సేరువుగా ఉన్నది. ఇకముందైనను వర్షాలు పడనిచో రాయలసీమదుర్గతి భయంకరమగును. కరువు తప్పించగల పెన్నారు-కుందువతి ప్రాజెక్టు యింకను కాగితంమీదనే ఉన్నది.

మార్షల్ పెటాపై కేసువిచారణ

దాదాపు పక్షంరోజులపాటు జరగవచ్చు

ప్యారిస్, జూలై 22: వర్డన్ పీరుడును ఫ్రాన్సుయొక్క 89 యేండ్ల మార్షలును నగు పెటాగారు యీ వారం మధ్యాహ్నం పోలీసు బండిలోని ఒక సాధారణ ఖైదీ మోస్తరు విచారణ నిమిత్తం మాంట్రూ కోటనుంచి ప్యారిస్ న్యాయస్థానానికి గొంపోబడిరని రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు. ఆ న్యాయస్థానంలో రెండు చిన్నగదులు ఆయనకుగాను ప్రత్యేకింపబడియున్నవి.

ఆయన విచారణ రేపు 1 గంటకు ప్రారంభం కావున్నది. ఖైన్నుకు విరుద్ధంగా కుట్ర చేసినట్లును జర్మనులకు తోడ్పడినట్లు ఆతనిపై నేరాలు మోపబడియున్నవి. యం. ఆంద్రే మార్షెల్ అనే 75 ఏండ్ల పబ్లిక్‌ప్రాసిక్యూటరు ముద్దాయికి మరణ దండన విధించాలని కోరుతాడు.

మార్షల్ పెటాతో ఆతనిభార్య, ఒక జెయిలు గార్డరు యిద్దరు క్రైస్తవసన్యాసినులు ఆ పోలీసు బండిలో వంటవచ్చిరి. ఒక ఆంబులెన్సుబండి జానిపనకు వెళ్లింది. కోర్టుచుట్టు జనం మూగకుండా పోలీసులు కాపలా కాచారు. ఆపోలీసుబండి సందడి లేకుండా ఒక పక్కగేటుగుండా కోర్టు ఆవరణలోకి ప్రవేశించినది.

ఈ విచారణ ఆరేలు కోర్టు మంటపపు గోంబగులో జరుగును. కోర్టులో హాజరగుటకు అనుమతి పత్రాలు అడిగిన పత్రికా ప్రతినిధులలో సగంమందికే ప్యాసులు యివ్వబడినవి. మొత్తంమీద 400 మంది ప్రేక్షకులకుమాత్రమే ప్యాసులు దొరికాయి. అనేక ప్రముఖులకుకూడా ప్యాసులు దొరకక అసంతృప్తి కలిగెను. పోలీసులు ప్రతిగడ్డాన జాగ్రత్తగా కాపలా కాస్తున్నారు. ఒక వైద్యుడు యిద్దరు ఆంబులెన్సు మనుష్యులు సర్వదా ఆయనిసంట నంటూవు. మార్షల్ పెటా హత్యాప్రయత్నంగాని ఆయనను తప్పించే ప్రయత్నంగాని జరుగకుండునట్లు పోలీసులు జాగ్రత్తగా మానుకొంటున్నారు. విచారణ కనీసం 15 రోజులు సాగవచ్చును. ఖైన్సు రేపల్ బొంగిపోయిందనే కథను మార్షల్ పెటా విరిస్తాడు. అతడు ఖైన్సుకు ద్రోహం చేశాడని పబ్లికు ప్రాసిక్యూటరు యం. మార్షెల్ వాదించును. ముగ్గురు జడ్జీలు 24 మంది జ్యూరీ మనుష్యులు యీ విషయాలను విచారిస్తారు.

బెజవాడకు పుష్కరయాత్రికులు

బెజవాడ, జూలై 22: వరదనీటి ముంపుతో కృష్ణానది ఉబుకుతూ ఉండగా నదిస్నానం చేయవచ్చిన జనప్రవాహమున్నూ విస్తరిల్లిపోతున్నది. నేడు 2 లక్షల మంది నదీస్నానము చేసినారు. నదికిపోయి ఒక్క మునక మునిగి ఒడ్డుకు చేరటానికి గంటకి తక్కువ పట్టకుండా ఉన్నది. జనసమ్మర్దం విజృంభించగా ఉన్నది. స్నానంకోసం గంటల తరబడి కూచుండిపోవలసి వస్తున్నది. గురువారం ఏకాదశినాడు జనసమూహం విపరీతంగా పెరిగిపోయినది. నగర మంతటా ఎటుచూచినా ఎక్కడచూచినా నేల యీనినట్లుగా జనం కన్పించారు. ఎవరిల్లు చూచినా పది పదిహేనుమందైనా హీనపక్షం బంధుమిత్రాదులుంటున్నారు. పోలీసువారు తగినబందోబస్తుగా ఉంటున్నారు. ఆరోగ్య శాఖవారు జాగ్రత్తగా ఉంటున్నారు. బెజవాడలో యిప్పుడు పుష్కరాల నిమిత్తం వచ్చిన యాత్రికుల జనాభా 3 లక్షలు ఉంటుందంటే అతిశయం కాదు. అందులోను ఆడంగుల బలగం హెచ్చు. దేవనింగు అనికాగ్లు యాత్రికుల రోజువారీ సాగానికి తగిన ఏర్పాట్లు చేశారు.

బెజవాడలో బిచ్చగాండ్ల అరెస్టు

బెజవాడ, జూలై 22: పట్టణంలో కొన్నికొన్ని ప్రదేశాలలో బిచ్చగాండ్రు తిరుగరాదనే నియమాన్ని అతిక్రమించినందుకుగాను 52 బిచ్చగాండ్రను నేడు పోలీసువారు పట్టుకొని స్టేషనరీ సబ్‌మాస్ట్రీకి కాంపు హాజరుపరచిరి. ఒక్కొక్కనికి ఆర్థదండాలు జరిమానా విధించగా, 51 మంది పెంటనే జరిమానాలు చెల్లించిరి. చివరివానిదగ్గర డబ్బులేకపోవడంచేత అందరూ చందాలేసుకొని వాని జరిమానా కూడా చెల్లించారు.

మాస్కో సంభాషణలు: సూంగ్ ధైర్యం

న్యూయార్కు, జూలై 22: మాస్కోలో జరిగిన రాయబారం విషయమై చైనా ప్రధాని టి. వి. సూంగ్ ధైర్యంగానే వున్నాడని చుంకింగ్ రేడియో ప్రకటిస్తున్నది. అంతరంగికంగా కంటే, అంతర్జాతీయంగానే చైనా పరిస్థితి మిన్నగా వున్నట్లు కూడా సూంగ్ తెలియజేస్తున్నాడట.

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం అయి తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురోజులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.

ఈ మందు చేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మాత్రలుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డరును యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1.(2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

EDUCATIONAL

WANTED TWO EXPERIENCED M A or B A L T or B Eds particularly strong in English Posts permanent Salary according to qualifications
Apply stating terms to Secretary,
TAYLOR HIGH SCHOOL,
NARSAPUR, (W G)

టెండరు నోటీసు

సౌత్ ఇండియన్ రైల్వే

నూర్జీ స్లాబ్లు (Nurjee Slabs)

31-8-46 వరకు సప్లయిచేయుటకు పెండ్లిళ్ళ చిరుమనపల్లి సౌత్ ఇండియన్ రైల్వే చీఫ్ ఇంజనీరుగారిచే ది 15-8-45 సాయంత్రం 3 గంటల వరకును రీసీవ్‌చేయబడును

టెండరుఫారములు, ఫారము 18 రు 2/-లు చొప్పునా చీఫ్ ఇంజనీరుగారివద్ద నుంచి పొంద వచ్చును ఏ పరిస్థితులలోగాని మొత్తము వాపసు యివ్వబడదు.

కావలెను

అనకాపల్లి మ్యూనిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులోని విద్యార్థులకు పేషుపని నేర్పుటకును Rattan Work Instructor) 20-1-21-2/2-30 స్కేలులో 1714 Edn ది 27-7-1939 గవర్నమెంటు ఆర్డరు ననుసరించి యోగ్యతలు, వయస్సు కులము దరఖాస్తులలో ప్రాసి యీ ఆఫీసుకు 31-7-45 తేదీలోగా పంపవలెను.

మ్యూనిసిపల్ ఆఫీసు, అనకాపల్లి, తే 15-7-1945 } జె మోహన రావు, కమీషనరు

ప్రకటన

ది పుయ్యూరు సుగరు కేన్ గ్రోయర్సు కో-ఆపరేటివు యూనియన్ లిమిటెడ్ పుయ్యూరు, తాలూకు ఫర్నిచర్ యూపత్తూ, 5-8-45 తేదిన ఆదివారము సాయంత్రము 3 గంటలకు పుయ్యూరులో యున్న యీ యూనియన్ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును గాన కావలసినవారు రు 100/- ధరావతుకట్టి వాడవచ్చును. పూర్తి వివరములు వగైరా వివరములకు యీ యూనియన్ ఆఫీసుకు వచ్చి తెలిసికోవచ్చును

(బోర్డు అనుమతితో)
పుయ్యూరు 16-7-45 } ప్రెసిడెంటు

బెంగాల్ నాగపూర్ రైల్వే

ఇండియన్ రైల్వేల ఆక్టు 77, 140, శెక్షనులక్రింద క్లెయిము నోటీసుల సర్వీసు

ప్రజలకు యిందుమూలమున తెలియ పరచునదేమనగా, ఓవర్ చార్జీల వాపసు గురించిన క్లెయిములన్నీ ది సూపరింటెండెంటు, రేట్సు అండ్ రెవెన్యూ మెంటు (రీఫండ్సు) బి.ఎన్.రైల్వే హౌస్, కిద్దర్‌పూర్.

ఈ విధముగా యివ్వబడిన నోటీసు, యిండియన్ రైల్వే ఆక్టు 77, 140 శెక్షనుల నిబంధనల ప్రకారము బి ఎన్ రైల్వేవారికి నోటీసు యివ్వబడినట్లుగా పరిగణింపబడును

W R Fitzgerald,
General Manager

గుండెలు! కఫలింకులు!!
అందమైన యెనామిల్‌కలరు కలవి
క్రొత్త డిజైనులు
గుండెలు (4 సైజు సెట్)
కడెరింకులు (ఈ సైజు సెట్)
ప్రింటెడ్ మెక్స్‌ట్రా వ్యాలిటి సెట్టు రు 2/-
ప్లెస్టిక్ వ్యాలిటి " రు 1/12
సెకండ్ వ్యాలిటి " రు 1/8/-
అరడజను సెట్టుకు తక్కువ కాని ఆర్డర్లు మాత్రమే అంగీకరింపబడును
గ్రాస్డేలు ఆర్డరుతో ఇచ్చి వంపబడు విధమును —S AHMAD ALY,
16, Venkatachalam Lane,
P T Madras

CATARACT
Try Degon's "EYE CURE" (Regd) a guaranteed specific for CATARACT and all other eye troubles No risk Thousands cured without operation Safe, sure, world-wide reputed and tested Success guaranteed Particulars free Price Re 3/- postage A 12
KAMALA WORKS (AP),
Panchpota, BENGAL,

నిరాశజెందినవారికి ఆశాజనక మగు
— మి స్రా —
ఆయుర్వేదిక్ ఇంజక్షనులు వాడుము
స్త్రీ సంబంధమైన రోగములు కలవారికు —
G. A Misra Ayurvedic Pharmacy (Regd) Jhansi U P

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ శు॥ చతుర్దశి
1945 సం॥జూలై 24 మంగళవారం
మం॥న తె 8-32 పూ॥ పు ప 10 49 వర్జ్యం సా 7-2 మొ 8-40 కు

పౌర్ణమి జూలై 25 బుధవారం
బు॥పా ఉ 8-25 ఉ పు ప 11-23 వర్జ్యం ప 3-24 మొ 5-0 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ శు॥ చతుర్దశి
మంగళవారము

ఆంధ్రవాణిజ్య సంఘం

ప్రతి సాంఘిక, రాజకీయోద్యమములందు, ఆంధ్రులు ముందడుగువేసి యావద్భారతదేశ ప్రసిద్ధి నొందుచున్నారు. కాని వ్యాపారరంగములందు మాత్రము అంత ప్రాముఖ్యతకు రాలేదు. యావద్భారత ప్రతిష్ఠ కలిగిన ఆంధ్ర పారిశ్రామిక సంస్థలు బహుకొద్ది. ఆంధ్రజిల్లాలలో వ్యవహరించుచున్న పెద్ద వ్యాపార సంస్థలనేకము ఆంధ్రేతరులవేగాని స్థానికులవిగావు. ఈ పరిస్థితికి కారణము లనేకము లుండవచ్చును. కాని ఉన్న నిజస్థితి అది

అయితే ఈ మధ్య ఒక పరివర్తన రామొదలు పెట్టినది. అనేకమంది యువకులు వ్యాపారమును చేపట్ట నారంభించిరి. అదివరకు మద్రాసుకు వచ్చి వ్యాపారము సాగించుటకు, వెనుకంజవేసే భావము తొలగిపోయి, చేస్తే మద్రాసులోనే వ్యాపారము చేయవలెనను ఉత్సాహము ప్రారంభమైనది. అనేకులు వ్యాపార విస్తరణకు మద్రాసుకు చేరుతున్నారు పది సంవత్సరముల క్రితము కనుపడని తెలుగు సంస్థలు అనేకము ఇపుడు కనుపడుచున్నవి వీరి రాకవల్ల అనాదిగా మద్రాసులోఉన్న తెలుగు వ్యాపారస్థులలో మరుగుపడి యున్న ఆంధ్రత్వమునూ బయటపడినది. దీని మూలమున అదివరబాకా కేటాయింపుగా నున్న మద్రాసు ఆంధ్రులకు, జిల్లా ఆంధ్రులకు, ఏకదృక్పథము, అన్యోన్యత ఏర్పడినవి. ఈ భావము కలుగుటకు, రాష్ట్రోద్యమము, రాజకీయోద్యమములు కూడ కారణమని చెప్పవచ్చును.

ఇతరవర్గములనేకములు సంఘీభావమునకు, సమష్టి ప్రయత్నమునకు అవసరమైన సంస్థను నిర్మించుకొన్నట్లు, ఆంధ్రవర్తకప్రముఖులు కూడ ఆంధ్ర చేంబర్ ఆఫ్ కామర్సను సంస్థను ఏర్పాటు చేసిరి. దీని స్థాపన జరిగి 17 సం॥లు అయినను చాలకాలము వరకూ విశేష పటుత్వము గల సంస్థ కాలేకపోయినది. కాని ఈ మధ్య అనేకులు దృష్టిని శ్రమతో పాటుబడి, దానిని జీవవంతమైన సంస్థగా చేయుటలో కృతకృత్యులైరి. సభ్యుల సంఖ్యను ఎక్కువ చేయుటయేగాక, స్వంత భవనమును సంపాదింపగలిగినది. జిల్లాలోని హామీ అనేకులు సభ్యులుగా చేరిరి. యావదాంధ్ర వాణిజ్య, పారిశ్రామిక వర్గమునకు ప్రతినిధి సంస్థగా తయారైనది. ప్రభుత్వము వారి దృష్టిలో ప్రాధాన్యత కుచ్చి, అదివరకు ప్రభుత్వ సంబంధములలో లేని ప్రాధాన్యమును సంపాదింప గలిగినది.

అయితే ప్రభుత్వము వారు ఈ విషయమును పూర్తిగ గమనించినట్లు లేదు. కొన్ని ప్రభుత్వ యోగ్య సంస్థలలో దీనికి ప్రాతినిధ్య మిచ్చినను నగర అభివృద్ధి సంఘములలోగాని, ఎం. ఎస్. ఎం రైల్వే సలహా సంఘములలోగాని ప్రాతినిధ్య మివ్వలేదు. ఈ విధమైన సంస్థలనేకమున్నవనీ, అన్నిటికీ ప్రాతినిధ్య మిచ్చుట సాధ్యముకాదని, అధికారులు సమాధానమిచ్చినట్లు తెలియుచున్నది ఈ వాదము పైకి సన్యముగ కనుపించిననూ పరిశీలనకు నిలువజాలదు. 17 సం॥లుగా పనిచేయుచున్న సంస్థను మొన్న మొన్న యుద్ధకాలములో పుట్టిన వాటితో పోల్చుట న్యాయమా? ఆంధ్ర చేంబర్ ఆఫ్ కామర్సు ఆంధ్ర వ్యాపారమునకు ప్రధాన ప్రాతినిధ్యసంస్థగానున్నది. కాబట్టి ప్రభుత్వమువారు ఈ సంగతిని గుర్తించి చేంబరువారి కోరికను తృప్తిపరచెదరని నమ్ముచున్నాము.

చేంబరు అన్ని విషయములలోనూ అభివృద్ధి చెందుచున్నది దేశ ఆర్థికగమన్య లన్నిటిమీదను దృష్టినిల్పి వాటి విషయమై జనోపయోగమైన అభిప్రాయములు తెలుపుచున్నది. వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆహ్వానించి వారితో వాణిజ్య, పారిశ్రామిక సమస్యలను గురించి చర్చించుచూ వచ్చినది. విలువగల గ్రంథములను కూడ కలిగియున్నది కాని చేంబరు అధ్యక్షు, కార్యదర్శులు తమ వివేచికలో తెలిపినట్లు వాణిజ్యమునకు సంబంధించిన విషయములను తెలియజేయుటలో, కొంచెము వెనుకబడియున్నది ఆ లోపమును సవరించుటకుగాను ప్రయత్నించుచున్నందుకు సంతోషము. అయితే ఒక సంగతి చెప్పవలసియున్నది. తాము ప్రారంభించదలచిన పత్రిక కేవలము వర్తకులకు వారిశ్రామికులకేగాక, దేశ ఆర్థిక సమస్యలన్నిటిమీద అందరికీ ఉపయుక్తమైన సమాచారమును తెలియజేయు పత్రికగా ఉండవలెననే కోరుచున్నాము. అతి శీఘ్రకాలములోనే, నిర్వాహకులు తలపెట్టిన భవన నిబంధనం, వసూలు మొదలైన కార్యక్రమములు పూర్తిఅయి, ఆంధ్ర చేంబర్ ఆఫ్ కామర్సు సర్వతోముఖముగా అభివృద్ధి చెందవలెనని కోరుచున్నాము. ఈ సందర్భములో దాని అధ్యక్షులైన పి. శేషాచలముగారిని, టి. వి. ఎతిరాజులు చెట్టిగారిని చేంబరు అభివృద్ధికి చేసిన కృషికి ప్రశంసించవలసియున్నది.

కాంగ్రెసు వాదులు-మున్సిపాలిటీలు

వ్యక్తిగతముగా పోటి చేయవచ్చును

న్యూఢిల్లీ, జులై 21: "వ్యక్తిగతముగా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెసు సభ్యులు పాల్గొనవచ్చును. ఇందుకు అడ్డంకి ఏమీలేదు" అని అసఫ్ అలీ ఒక స్నేహితునికి ఉత్తరము మూలకముగా తెలియజేసినారు. "కాంగ్రెసు వాదులు కాసనసభలో పాల్గొంటూ ఉండగా కాంగ్రెసు సభ్యులు కార్పొరేషన్ ఎన్నికలలో పాల్గొనవచ్చును. కాంగ్రెసు సంస్థ నుండి రోజులలో నయితే కాంగ్రెసు సభ్యులు కాంగ్రెసు పేరుతో మున్సిపల్ యెన్నికలలో పాల్గొనవలసిందే లేనిచో నిర్గమయుచేయవలెను. మున్సిపల్ యెన్నికలు అనేక విషయాలకు కొలబద్దలు అయినవి. అందువల్ల కాంగ్రెసు వారులలో పరస్పర భిన్నాభిప్రాయ భేదాలు కలిగించే మున్సిపల్ యెన్నికలలో పాల్గొనవలసిందే కాంగ్రెసువారులకు మంచిది" అని అసఫ్ అలీ ఆ ఉత్తరములో తెలియజేసినారు.

"కాంగ్రెసు చెయ్యవలసినదంతా చేసినది"

సిమ్లా సభ వైఫల్యం సి. ఆర్. అభిప్రాయం

చెన్నపురి, జులై 22 "కాంగ్రెసు ఎంతదూరం పోగలదో అంతమేరమూ పోయినది ఏమి చెయ్యాలో అదంతా చేసింది అయినా సిమ్లాసభ విఫలమైందంటే దానికి కాంగ్రెసుది బాధ్యత కాదు ఇతరులదే' అని శ్రీ సి రాజగోపాలాచారిగారు నేడుఆంధ్రపత్రిక ప్రతినిధి త్యాగరాయనగరంలో సందర్శించి సిమ్లాసభను గూర్చి అడగ్గా చెప్పారు. రాజగోపాలాచారిగారు నిన్నరాత్రి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీనుంచి మద్రాసు చేరారు

లియాకత్ అలీఖాన్ మాట తప్పినాడనీ అంగువల్ల దేశాయి లియాఖత్ ఒడంబడిక భగ్నమైనదని రాజగోపాలాచారిగారు చెప్పినమాట విషయమై ప్రస్తావించగా ఇట్లా చెప్పారు

"నేను అసోసియేట్డ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడనేలేదు. డాన్ పత్రిక విలేఖరికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇస్తున్నాను అన్నారు విలేఖరి తనకుతోచింది వ్రాశాడు గాని నేను అట్లా చెప్పలేదు" అన్నారు

కాంగ్రెసు-లీగు సమానసూత్రం

కాంగ్రెసు లీగు సమానసూత్రమే దేశాయ్-లియాఖత్ అగ్రిమెంటుకు ఆధారంకదా అని అడగ్గా గతించిన ఒడంబడికలు తిరిగి పైకిలేపనిత్తటం మంచిది కాదన్నారు, దానిప్రకారం, కాంగ్రెసు లీగు సమానసూత్రమైతే సిమ్లాసభ సఫలమయ్యేదని నాకేమిటి అన్నదాన్ని చెప్పగా "ఆయనకు అనుకూలమైన విషయాలెన్నో గ్రహించాడు. అవన్నీ మనకు ప్రస్తుతిలేదు బ్రిటిషుప్రభుత్వం ఏమన్నా చెబితే అది మనకు ప్రధానం" అని రాజగోపాలాచారిగారు అన్నారు

రాజకీయఖైదీల విడుదల

కాంగ్రెసుపై నిషేధం, తొలగించటం రాజకీయఖైదీల విడుదల ఆగస్టుమాసంలో సంభవం కావచ్చునన్నారు

డా॥ పట్టాభిగారి ప్రసంగ ప్రశంసరాగా "నేను చదివాను" అన్నమాట మినహా బహిరంగంగా గీమా చెప్పనిరాకరించారు ప్రకాశంగారు సాంబమూర్తిగారు ఉన్నట్లేలేదని తెలుసుకున్నారు

శ్రీ రాజగోపాలాచారిగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గూర్చి విపులంగా బుధవారం సాయంత్రం మద్రాసులో బహిరంగసభలో మాట్లాడతారు గురువారం ఉదయం బయలుదేరి శ్రీ విద్యాలయ స్నాతకోపన్యాసం కొయ్యటూనికి వెళ్లి పడుకున్నారు అక్కడనుంచి అంబాపర్తా వెళ్లి ఆగస్టు రెండో వారంలో మద్రాసు చేరుకుంటారు.

సిమ్లా సమావేశము - సోవియెట్ సంబంధము

జె. జె. సింగు అభిప్రాయము

న్యూయార్కు, జులై 22: "భారతదేశములో ఉన్న అసంఖ్యాక జనులు కలిసి పనిచేయవలెననే సంకల్పానికి సిమ్లా సమావేశము ఒక సాక్ష్యము. అంతేకాదు. అల్ప సంఖ్యాకుల పేరుతో ఎప్పటికప్పుడు అంతరాయము కలిగిస్తున్న బ్రిటిషు రాజనీతి విధానానికిన్ని అది ఒక నిదర్శనము" అని అమెరికాలో ఉన్న ఇండియాలీగు అధ్యక్షుడు జె. జె. సింగు ఈనాడు రేడియో ప్రసంగములో చెప్పినాడు.

"సిమ్లా సమావేశము ఎందుకు నిలిపివేయవలసివచ్చింది? అది విఫలము అయిపోవడానికి బ్రిటిషువారు ఎందుకు ఒప్పుకొన్నారు? ఇందుకు వేవెల్ ప్రభువే స్వయముగా కారకుడని నేను నమ్మజాలను. బ్రిటిషు ప్రభుత్వములో హిందూ ప్రజాభిప్రాయ ప్రతికూలురయినవారు వేవెల్ ప్రభువుకు ఒత్తిడి కలుగజేసి ఉంటారని నమ్మకము.

మధ్య ప్రాచ్యములో బ్రిటిషువారు అరబ్బీ రాష్ట్రాలను కాంక్షిస్తున్నారు. ఈ మధ్యనే నూతనముగా పుట్టిన అరబ్ లీగు అనేది బ్రిటిషువారి జిడ్డ అని నేను నిస్సందేహముగా విశ్వసిస్తున్నాను. మధ్య ప్రాచ్యములో రష్యన్ పలుకుబడి ఇంకా ఎక్కువయిపోతుందనే భయమే అరబ్బీ ప్రపంచాన్ని బ్రిటిషువారు జోలకొట్టేట్లు చేసింది. ఇది మన అందరకున్నూ తెలుసును. జిన్నాను అతని ముసల్మానులు అనుచరులనూ సరాభ్యంచేట్లయితే అరబు రాష్ట్రాలలో విరోధాలు తెచ్చిపెట్టకుండ అవుతుందని బహుశః బ్రిటిషు ప్రభుత్వమువారు అభిప్రాయపడి ఉంటారు. అరబ్బీలలో విరోధాలువస్తే సోవియెట్ యూనియన్, మధ్య ఆ ప్రాంతాలలో కాల్లుపెట్టడానికి వీలు అవుతుంది. సోవియెట్ యూనియన్ అంటే ఉన్న భయమువల్ల సిమ్లా సమావేశాన్ని బహుశః నిలిపివేసినారు. ఇంతకన్నా మరొక కారణము కనుపించడములేదు" అన్నీ జె. జె. సింగు చెప్పినాడు.

రోము జెయిలులో ఖైదీల తిరుగుబాటు

తుపాకీ కాల్పులు

రోము, జులై 22 ఇటలీలో రోము నగరమందు పురాతనమైన రెజినా కోయిలీ అనే జెయిలులోని 2400 మంది ఖైదీలు నిన్నటి దినం తిరుగుబాటు చేశారు వసారాలలోనికి వచ్చి అచటనున్న పోలీసు కాపలా వారిపై బరికొట్టి వారివద్దనున్న తాళం చెవులను తీసికొన్నారు నేటి రాత్రి పైకప్పుపై ఖైదీలు నిప్పంటించారు పైకప్పు బ్రహాండంగా తగులబడుచున్నది మధ్యమధ్య పోలీసులు తుపాకులు కాల్పుచున్నారు ఖైదీలు తప్పించుకొని పారిపోకుండా పోలీసులు తుపాకులు పేల్చుచున్నారు

ఈ జెయిలులో 700 మందిని మాత్రమే బంధించుటకు వీలున్నది కాని, అంతకంటె చాలా ఎక్కువమంది ఖైదీలు ఇచట ఉంచబడుటవల్ల యీ అల్లరులు జరిగినవని చెప్పుచున్నారు చక్కటి మామూలు వేరాలు చేసిన ఖైదీలు ఎక్కువగా ఉన్నారు. 350 మంది పొలిస్టు రాజకీయ ఖైదీలు కలరు వీరిని పట్టుకొనుటకై సాధారణ ఖైదీలు ప్రయత్నించు చున్నారని తలంచుచున్నారు కటకీలకు ఉన్నటువంటి ఇనుప బడ్డీలను ఊడదీసి వాటిని చేతి బుచ్చుకొని తిరుగుబాటు చేశారు

మిత్రరాజ్యాల అధికారులకు తమకు సహాయము చయవలసినదని జెయిలు అధికార్లు కోరిరి. కాని, ఇది కేవలము దేశ మధ్యంలో జరుగుచున్న వ్యవహార మగుటవల్ల యీ విషయంలో జోక్యము కల్గుచేసికొనరు అని జవాబు చెప్పారు

తుపాకులు కాల్చబడినప్పటికీ ఇంతవరకు జననష్టం ఏమీలేదు ఘర్షణలు అమర్చబడవు మోటార్లు జెయిలు చుట్టును చేరి ఖైదీలు తప్పించుకొని పారిపోకుండా కాపలాగా ఉంటున్నవి

గత రాత్రి పోలీసు కాల్పులవల్ల ముగ్గురు ఖైదీలకు గాయములైనవి

జర్మనీ నష్టపరిహారం

(1-వ పేజీ తరువాయి)

గ్రాము ఇచ్చారు ఈవార్తను మాస్కో-రేడియోలో చెప్పారు దీనిక నాయకత్రయం ఈ విషయం చర్చిస్తే సోవియట్ రష్యా సంతోషిస్తుంది

ఆదివారంనాడు శాంతి సమస్యలను చర్చించారు

ట్రూమెన్, చర్చిల్, స్టాలిన్ ఆదివారంనాడు సమావేశం అయినప్పుడు శాంతి సమస్యలనుగురించి చర్చించినట్లు అమెరికా రాయబారవర్గంలోనివారు వెల్లడించారు ఆ సమావేశానికి విదేశాంగ మంత్రులు కూడా హాజరయ్యారు

సమావేశం రహస్యంగా జరగడానికి బాధ్యులు

నాయకత్రయ సమావేశం జెనానా పరిస్థితులలో జరగడానికి చర్చిల్, స్టాలిన్లే బాధ్యులని 'డెయిలీ మెయిల్' విలేఖరి వ్రాశాడు. ఈ తెరచాటు భాగోతం అంటే అమెరికనులకు చాలా అసహ్యంగా ఉంటోందిట.

ఇట్లా రహస్యంగా జరగాలని మరుగు రహస్యములు సూచించారట, దానికి చర్చిల్ వెంటనే సమ్మతించాడట. లేకపోతే ప్రపంచం నాలుగుమూలలా నలుగురూ చేసే ఊహాగానాలవల్ల సంప్రతింపులు సవ్యంగా సాగడానికి భంగం కలుగుతుందని కూడా అన్నాడట.

మాస్కోలోని పెద్ద పత్రికలు 'ఇజ్వెస్టియా,' 'రెడ్ స్టార్' నాయకత్రయ సమావేశానికి సంబంధించిన వార్తలన్నీ లేక పోవడంవల్ల బొమ్మలు తోడే జేజులు నింపుతున్నాయి, ఈ తెరచాటు భాగోతంవల్ల కలుగుతున్న పదంతులను ఖండిస్తూ 'ప్రావ్దా' పత్రిక ఒకసంపాదకీయాన్ని వ్రాసింది. ఈ సంప్రదింపులు భగ్నమవాలని కోరేవారే ఈ పదంతులు కల్పిస్తున్నారనీ, యూరప్‌లోనూ, అవతలా కూడా హిట్లర్ అనుకూలురు ఇంకా ఉన్నారనీ ఆ పత్రిక వ్రాసింది.

సమావేశం జూలై 26 వ తేదీకి పూర్తి కాకపోతే వచ్చేసమస్యలు

నాయకత్రయ సమావేశాలు జరుగుచున్న ప్రస్తుత ధోరణి గమనిస్తే చాలా కాలం జరిగేట్లు కనపడుతోంది. ఇంగ్లండులో తొందర కలగక పోయేటట్లయితే 3 వారాలపాటు జరుగవచ్చు.

సమావేశం జులై 26 తర్వాత కూడా జరిగేటట్లయితే బ్రిటిష్ ఎన్నికలలో చర్చిల్ గెలవని పక్షంలో ఏమి జరుగుతుందన్నది ఒక సమస్యగా పరిణమించినది. తాము గెలవకపోతే చర్చిల్ నాయకత్రయంలో తన స్థానాన్ని ఖాళీచేసి అట్లీకి ఆ స్థానం ఇచ్చి తాను అతనికి స్నేహితుడుగా, సలహాదారుడుగా ఉంటాడా? కార్మికులు గెలుస్తే బ్రిటిష్ పరిస్థితి మాట్లాడడానికి తనకు అవకాశం ఇవ్వమని చర్చిల్ అన్నాడు.

కాంగ్రెసు పునర్నిర్మాణము

శంకరరావుదేవు ఉపన్యాసం

పూనా, జులై 21 కాంగ్రెసు వర్కింగుకమిటి సభ్యుడు శంకరరావుదేవు మహారాష్ట్ర సేవాదళము వారున్నూ, యితర సంస్థల వారున్నూ ఆయన్ను గౌరవించడానికై అయిన సమావేశములో ప్రసంగిస్తూ "దేశము స్వాతంత్ర్యసమ్యానికి అనతిదూరములో ఉంది స్వాతంత్ర్య పోరాటములో కాంగ్రెసుకే జయము ప్రాప్తిస్తుందనే విషయము ఇదివరకు కన్నా ఇప్పుడు మరింత గ్రుడపడింది' అని చెప్పినారు

ఆయన ఇంకా ఈ విధముగా చెప్పినాడు

"1942 వ సంవత్సరపు ఉద్యమమును గురించి అనేకమంది నన్ను ప్రశ్నించినారు అది గమ్యాన్ని పొందకపోతే పోయి ఉండవచ్చును. కాని కాంగ్రెసు మరింత శక్తిమంతము అయింది పోరాటము సాగించడానికి మరింత సంసిద్ధము అయింది.

సిమ్లా సమావేశము భగ్నము అయిపోయినందుకు విచారపడనవసరములేదు భవిష్యత్కార్యక్రమాన్ని గురించిన్నీ, పద్ధతిని గురించిన్నీ కాంగ్రెసు యోచిస్తున్నది ఆ కార్యక్రమాన్ని కొనసాగించడానికి అందరూ సంసిద్ధముగా ఉండవలసింది. కాంగ్రెసు బలము అంతా దాని జాతీయవాద స్వభావమువిూద ఆధారపడిఉంది నలుబది కోట్లమంది జనుల స్వాతంత్ర్యము కోసము అనే పోరాడిం పాంచుకుగానూ, ఆర్థికముగాను సరిహద్దు ప్రతిపత్తితోనూ ఉండే జాతీయాభివృద్ధికి సత్య అహింసా సిద్ధాంతాలతో అది పాటుపడుతూ ఉంది. ఈ దేశములో కాంగ్రెసు విజయము కోసము అందరూ కాని పద్ధతులను అవలంబించవలెను కాంగ్రెసు జయించినదాడు ఈ దేశము ప్రపంచములో సుస్థిరశాంతిని నెలకొల్పుతుంది"

ఆచార్య వినోబాభావే

మహాత్ముని సందర్శనము

సేవాగ్రామము, జులై 22 మూడు సంవత్సరాలు అయిపోయిన తరువాత ఈ నాడు మధ్యాహ్నము ఆచార్య వినోబాభావే గాంధీమహాత్ముని సందర్శనము చేసినాడు

ఆచార్య వినోబాభావేతో హిందుస్థానీ తాలిం సంఘమువారయిన ఆర్య నాయకమ్మ ఆశాదేవి ప్రాథమిక విద్యా విధానాన్ని గురించిన్నీ, దాని అభివృద్ధిని గురించిన్నీ చర్చించారు కిందటి మూడు సంవత్సరాలలోనూ జరిగిన పనిని గురించి ఆయనకు తెలియజెప్పినారు

కస్తూరిబా మెమోరియల్ మెడికల్ సర్వీస్, వల్లభభాయి పటేలు శత్రు దిక్పాల సమయములో అక్కడ ఉండి వారిన్నీ డాక్టరు సుశీలనాయరు బొంబాయి వెళ్లిపోయింది.

గుంటూరులో కొత్తరకం పొగాకు

పరిశోధన ఫలితం

న్యూఢిల్లీ, జులై 22: గుంటూరులో ఉన్న పొగాకు - ఉప పరిశోధనాలయంలో చేసిన పరిశోధనల ఫలితంగా, 'అమారెలో 61' అనే పేరిట ఒక మంచి కొత్తరకపు సిగరెట్టు - పొగాకు తయారైనది.

ఈ పొగాకు అమారెలో జాతిది; అమారెలో స్లో బర్నింగుకు బాగా పనికి వస్తుంది.

పరిశోధనా భూములలోనూ, రైతుల పొలాలలోనూ ఈ పొగాకు మీద జరిపిన పరీక్షల ఫలితంగా హిందూదేశంలో విస్తారంగా పెంచే 'హారిజన్ స్పెషల్' కంటే ఈ పొగాకే మేలైనదిగ కనుగొనబడినట్లు తేలుచున్నది. 'హారిజన్ స్పెషల్' కంటె ముందర పంటకు వస్తుంది; పుట్టుబడి ఎక్కువ; బర్నింగుకు తక్కువ వసేపు పట్టుటంచేత ఈ ప్రక్రియలో కావలసిన జోడు కూడా తక్కువే ఖర్చవుతుంది; పెద్ద ధరలున్న మేలురకపు ఆకు 20 పెర్సెంట్ ఎక్కువ ఉత్పత్తి అవుతుంది. హైదరాబాదు, కట్టక్, పూనాలాంటి చిన్నచిన్న ప్రదేశాలలో కూడా ఆకు చక్కగా తయారైనది. 'హారిజన్ స్పెషల్'కు అనుకూలమైన రేగడి నేలలో కూడా ఇది చక్కగా ఎదుగుతుంది. కాబట్టి 'అమెరెలో 61' అధికతర ఆర్థిక ఆదాయాలు సంపాదించి పెట్టగలదని యోచిస్తున్నారు. ఈరకము రైతులు కిప్పుడే విడుదల కావున్నది.

ఒరిస్సా వోటర్ల జాబితా తయారు

కటకం, జులై 22: ఒరిస్సా రాష్ట్ర అసెంబ్లీ వోటర్ల జాబితాలు 18 నియోజకవర్గములు పునః పరిశీలన చేసి సిద్ధపరచుచూ ఉంటారు. ఇప్పుడు 1-4-45 వ తేదీ వరకు సరియైన జాబితాగా స్వీకరింపబడదగిన వోటర్ల జాబితాలు తయారు చేయబడుచున్నవి. కనుక యీ సమస్య కాలంలోనే ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికలు జరుగుచుకి నప్పటికి, యిప్పుడు తయారవుచున్న వోటర్ల జాబితాలు అక్కరకు రావలె.

సిట్టాంగ్ పశ్చిమాన యుద్ధవైఖరి

మూడు స్థలాలు తిరిగి శత్రువశం

సాన్ ఫ్రాన్సిస్కో, జులై 22 దినపత్రికలలో సిట్టాంగ్ పశ్చిమ తీరాన సాన్ బలాలు తిరుగుదాడి గావించి న్యాంగ్‌కాషే, మీచాంగ్, బాబ్యాం అను మూడు స్థలాలను తిరిగి ఆక్రమించుకొని దాదాపు వెయ్యిమంది శత్రు సైనికులను హతశేషులు చేశాయని జపాన్ వార్తా సంస్థ ప్రచురించినది.

ప్యూనద్ద బ్రహ్మాండ యుద్ధం సాగుతోంది

బర్మాలో కనుపటి బ్రహ్మాండ యుద్ధం రంగూనుకు పందమైళ్లు ఉత్తరాన గలప్యూ అనే స్థలం చుట్టూరాల సమభూములలో సాగుతోంది

చాలా తెగింది మిత్రబలాల చక్రబంధంనుండి తప్పించుకొనవాలనే ఉత్తరపు రనా వహించాలనే ఉద్దేశంతో 5000 పైగా జపాను సైనికులు పెగూ కొండలనుండి ప్యూదక్షిణ ప్రాంతానికి తప్పించుకు బ్రహ్మాండమైన ప్రయత్నం సాగిస్తున్నారు గత శుక్రవారం మధ్యాహ్నం నుండి శత్రు సైనికులు 500 నుండి లేదా వెయ్యిమందిగల జట్లుగా బయల్దేరి ప్యూ అనే చోటికి తూర్పుదిశగా జరుగుతున్నారు మన సైనికులు వారిపైబడి వారికి చాలా నష్టాలు కలుగజేస్తున్నారు

తమ బలాలు యీ రీతిగా తప్పించుకోవటానికి యత్నిస్తున్న సమయముననే సిట్టాంగ్ మలుపునందలి శత్రు బలాలు తమ పిగూ బలాలపై మిత్రసేనల వత్తిడి తగ్గించేందుకు పెద్ద పెట్టున దాడిని ప్రారంభించి ఉత్తర ముఖంగా దారితీస్తున్నారు శత్రు బలాలు పిగూకు 29 మైళ్లు యీశాన్యంలో గల మిట్‌కోయ్ ప్రాంతానికి యింకా విశేషముగా చేరుకొంటున్నవి (అ ప్రె)

మిత్రచక్రబంధంనుండి తప్పించుకొనే యుద్ధం

క్యాండీ, జులై 23 రంగూను మాండలే పశ్చిమ దిశలో మిత్రచక్రబంధంలో చిక్కుకొన్న అనేకవేల జపాన్ సైనికులు అక్కడనుండి తప్పించుకొని తూర్పు వైపునకు పోవటానికి నిన్న యుద్ధం ప్రారంభించారని అధికార ప్రకటన తెలుపుచున్నది. అ ప్రె

చైనా సేనక్వీలిన్ సమీపిస్తున్నది

చుంకింగ్, జులై 22 బ్రహ్మాండమైన నాలుగు చైనాదళాలు క్వాంగ్సీ రాష్ట్రం కొండల నుండా రైలు మార్గాలు యితర రహస్తాలు మీదుగా ఈశాన్య దక్షిణచైనాలో జపానువారి ముఖ్య స్థావరమైన క్వీలిన్‌ను సమీపిస్తున్నారని చైనా యుద్ధకార్యాలయ ప్రకటన తెలుపుచున్నది ఒక చైనాదళం క్వీలిన్ పశ్చిమాన 9 మైళ్లలో గల స్థలమును చేజిక్కుకొన్నది క్వీలిన్ సమీపంలో గల మూడు అమెరికను స్థావరాలలో నొకటైన యాంగ్సూ అనే చోటికి 12 మైళ్లు దూరమునకు మరికొన్ని చైనాబలాలు చేరుకొన్నవి చైనా సైనికులు చోఆన్ అనే చోట్ల పట్టణము యింకా మూడు స్థలాలు తిరిగి ఆక్రమించుకున్నారు

(రాయిటరు)

ఆంధ్రవాణిజ్యసంఘం

ఆంధ్రవాణిజ్యసంఘం వార్షిక సమావేశమునందు యీ దినపత్రికార్యవర్గము ఎన్నుకొనబడెను —శ్రీ ని వేదవరు ఎం. ఎస్.ఎల్ గారు అధ్యక్షులు శ్రీ న్యాయరామారావు, గుంటూరు నరసింహారావు, ముద్దా వేంకటరంగయ్యగార్లు — ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు - ఎన్ వెంకటరంగం చెట్టి, టి వి ఎతిరాజులు చెట్టి ని ఆదినారాయణ, ఎస్ వి పి. రామ్రావు. వై వి, కొటయ్య, వి రంగమన్నారు చెట్టి, పి. జానకిరంగప్ప, వి. సుబ్బారావు, వి నాగయ్య చెట్టి, ఎన్ రామచంద్రేశ్వరరావు, ఎం కన్నన, సి రంగనాయకులు చెట్టి, బి ఎ లోకయ్య నాయుడు, ఎం. శ్రీనివాసులు చెట్టి, పి వెంకటసుబ్బారావు (వెజవాడ) కాంతా విశ్వేశ్వరరావు (మచిలీపట్నం) పెనుమర్తి వెంకయ్య (రాజమండ్రి) ఎస్ పి రాములు నుత్తగార్లు (కర్నూలు) ఎంపిక నల్లూరు స్వీకరింపబడినవారు

ఆంధ్ర సెనేటు ఎన్నిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేటు సభ్యులు ఎం ర

ఒంగోలు

రేల్వే స్టేషన్‌మాస్టర్ కె. అది నారాయణరావుగా రిచటినుంచి బదిలీ అయిన సందర్భంలో 18 న రైల్వే ఉద్యోగులూ, పౌరులూ తేనీటివిందు ఇచ్చినారు.

తెనాలి

పట్టణ ఫర్నిచరు దుకాణదారులు సమావేశమై సంఘంగా ఏర్పడినారు. నీలం రాఘవయ్యనాయుడుగారు అధ్యక్షులు, కోడూరు బుచ్చారావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయినారు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

హిందువుల భోజన ఫలహారములు

నవుకరుసదుపాయము

మద్రాసు, బెజవాడ మధ్య నెం. 3, 4 గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెస్సులలో ప్రయాణము చేయువారికి భోజనము ఫలహారములు, పానీయములు దొరకునట్లు సహాయము చేయుటకు 1945-వ సం॥ జూలై 25-వ తేదీనుండి యిండియన్ క్యాటరింగ్ కోరియరు సర్వీసు ఏర్పాటు చేయబడును.

ఒక కోరియర్ ప్రతిరోజు ఆప్ అండ్ డౌన్ ట్రెయినులలో ప్రయాణము చేయును. అతడు తేల్లట్రిల్లు యీనిఫారం ధరించి ఒక బ్యాడ్జి వేసుకొనును. పిటిపల్ల అతనినీ ప్రయాణీకులు సులభముగా గుర్తుపట్టగలరు.

భోజనము, ఫలహారములు, పానీయములు స్టేషనులవద్ద దొరకే విషయములలో అరదు ప్రయాణీకులకు సమాచారము తెలియజేసి, వారికావలసినవి తెలుసుకొని, భోజన టిక్కెట్లు మాత్రమే అమ్ముచుండును.

ఈ సర్వీసుకు ప్రత్యేకముగా రుసుము యివ్వనక్కరలేదు.

కృష్ణా పుష్కరాల సందర్భమున బెజవాడలో మా 37, 38 ప్రదర్శనశాలలను దర్శించండి.

వేణి: సమస్త తలవ్యాధులను నివారించి, తలవెండ్రుకలను అందముగా, దట్టముగా, పొడుగుగా పెంచును.

మోహన్ అమ్లా హెయిర్ ఆయిల్: శాస్త్రీయముగా తయారు చేయబడినది. మెదడును చలువపరచి, దీర్ఘమైన కేశములను పెంపొందించుటలో సాటిలేని తైలము.

మోహన్ కోకోలాల్: శిరోజములవృద్ధికి, సౌకుమార్యానికి శాస్త్రీయమైన పద్ధతులతో చేయబడిన నారికేళ తైలము.

మోహన్ పరిమళ ఆముదము సౌందర్యవంతమైన, ఆకర్షణీయమైన శిరోజములు, నిగనిగలాడుతూ పట్టుపరి ఆముదమును ఉపయోగించుట వలన దొరుకును.

మోహన్ స్నో: సుకుమారమగు మెఱిసిలు, వచ్చులు లేకుండా చేసి సుకుమారత్వమును పెంపొందించును.

మోహన్ సిరా వ్రాయుటకు ముచ్చటగా నుండును.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:

మోహన్ కెమికల్ వర్క్సు (Regd)

బెజవాడ.

AAA 160

వారి కుయుక్తులను తెలుసుకొని వారికి భంగము గలుగజేయుడు

గుడ్డమీద ధర ముద్రించబడినది దీనికిమీద ఒక దమ్మిడికూడా యివ్వను

మంచి పదార్థములు, ఆరోగ్యకరమైనవి, ఇంగము గరగించబడినవి, ఎంతో శ్రద్ధగలవి, దాని మీద బలమైన రోగములు, దుర్గంధ పరి మిదడ్డుండి రక్షించి నగుడు ఏమి కష్టమైన పెంచే పోరాడుచు తిరిగోట్టుదేయుడు

బ్లాక్‌మార్కెట్టులో ఎక్కువ డబ్బివ్వనని చెప్పుడు - అప్పుడు బ్లాక్‌మార్కెట్టేయుండదు

(భారత ప్రభుత్వపు ఇన్‌ఫర్మేషన్ మరియు బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారిచే ప్రకటింపబడినది.)

రాష్ట్ర వార్తలు

గూడూరు

రాపూరుతాలూకా కలిచేడు గ్రామ సమీపపు రాజులచెరువు మైకానిలో జులై 16 ఉదయం ప్రమాదవశాన చెబ్బలు తగిలిన 4 నురిని మంచాలమీద గూడూరు ఆస్పత్రికి రాత్రికి చేర్చినారు. 2 కి మాత్రం దెబ్బలు మోపుగా తగిలినవి. గూడూరుకు సదరుగని 16 మైళ్ళ దూరమున్నది.

కర్నూలు

కర్నూలువర్తకుడు బచ్చు సాంబయ్య కర్పూరం హెచ్చులాభానికి అమ్మినాడని ఎడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు రు 50 లు జరిమానా విధించాడు.

రాజమండ్రి

హిందూ రిలిజియస్ ఎండోమెంట్స్ బోర్డు అధ్యక్షుడు టి. యం. నిన్నయ్య పిర్యేగారు 18 న కోటిలింగాల దేవాలయమును, గోదావరీ గోసాయి మఠమును చూచారు.

పాగాకు వర్తకుల యిబ్బందులను గురించి యీ మధ్య దూడా పీఠాస్వామి రెడ్డిగారు చెన్నపురిపోయి అధికారులకు విన్నవించగా నీరులేని పేరుహాసులకు పాతఫారాలు, వెనకటి ఎక్కౌంటు పుస్తకాలు పనికి వచ్చునని, నీరు ఉన్నవానికి కొత్తవి కావాలనని తెలిసారు.

నర్సాపురం

యర్రమిల్లి నారాయణమూర్తిగారి అధ్యక్షతన నరసాపుర ప్రముఖులు సభచేసి గర్నెపూడి లక్ష్మీనారాయణగారికి స్వాగతపత్రం సమర్పించి సన్మానించారు. వీరు యిక్కడి భారత లక్ష్మీబ్యాంకు ఏజంటుగా 7 సం॥ నుంచీ ఉంటూ ఈంతి ఇప్పుడు గూడూరు బ్రాంచికి బదిలీపోతున్నారు.

నిడుబ్రోలు

తమిళనాడు కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టరు డి. యస్. తీర్థగిరిగారు 18 న నిడుబ్రోలువచ్చి శ్రీయస్. జి. రంగాగారితో కాంగ్రెస్, కిసాన్ విషయాలను గురించి ముచ్చటించారు.

మేకల హనుమంతు అనే అతడు యీ ప్రాంతాలలో తిరుగుచుండగా పోలీసువారు అరెస్టుచేసి రేపల్లె సబ్‌జైలుకు పంపారు. ఇతడు పి. టి. ఆర్టు ముద్దాయి. జైలునుంచి పరారీ అయినవాడు.

తణుకు

తణుకు సబ్ ఇన్‌స్పెక్టరు బండారు పాపన్న, రెడ్డి రుద్రి అను వారలను అరెస్టు చేశారు. ఈ సమీపగ్రామం జీర్వూరులో జరిగిన దొంగతనం సందర్భమున వీరిని అరెస్టుచేసి ఇళ్లు సోదాచేయగా సదరు చోరీ ఆస్తి దొరికినది. నలుగురు పోలీసుల మధ్య నుంచి బండారు పాపన్న వాళ్లను కనుగ్రుడ్డు పారిపోగా తిరిగి పట్టుకున్నారు.

పోతాప్రగడ శ్రీ రామారావు గారిని అధ్యక్షులుగను, బలిజేపల్లి వెంకటసుబ్బారావుగారిని కార్యదర్శిగను తణుకు న్యాయవాది సంఘంవారు 1945-46 సంవత్సరానికి ఎన్నుకున్నారు.

కాకినాడ

బంట్లు, జట్కాలు కార్మికసంఘ సభ 15 వ తేదీ మంత్రిప్రగడ శేషగిరిరావు గారి అధ్యక్షతన జరిగింది. పి. వి. కె. రావు, కోమాంతూరు శేషగోపాచార్యులుగార్లు కార్మిక సమస్యల గురించి ఉపన్యసించినారు.

కాకినాడ కిళ్ళీకాలాను వారల సహకార సంఘం సర్వసభ్య సమావేశం 15 న జరిగింది. పి. వి. రావుగారు అధ్యక్షుని గను, కె. వి. యస్. రామచంద్రన్ గారు కార్యదర్శిగను మరి ముగ్గురిని జైంట్ కార్యదర్శులగను సభవారు ఎన్నుకున్నారు.

కాకినాడ దర్జీలసంఘం సర్వసభ్యసమావేశం 16 న జరిగింది. అల్లాఉద్దీన్ గారి అధ్యక్షతన జరిగెను. దర్జీల సహకారసంఘం పెట్టుటకు తీర్మానించారు. ఇంకా వృత్తికి సంబంధించిన విషయాలు ఆలోచించుకొని కొన్ని తీర్మానాలు చేశారు.

మంతెనవారి పాలెం

డాక్టర్ మంతెన రామరాజుగారు ఏర్పాటుచేసిన శాంతివిద్యాలయానికి చెందిన రసాయనశాల ప్రారంభోత్సవము రావుసాహెబ్ గోగినేని గోపాలరావుగారు జరిపిరి. గోగినేని వంశనాయకులు, పడాల కోటయ్యనాయుడుగార్లు హాజరైనారు.

తుని

తుని వర్తక సమస్తాల సంఘం కంబాల కృష్ణమూర్తిగారి అధ్యక్షతన 9 న సమావేశమైనది. ఈ సంస్థను రాష్ట్రసంఘంలో చేర్చుటకు తీర్మానించారు. పామ్ ఎంప్లాయీస్ చట్టం జంటనే అమలుపరచమని ప్రభుత్వంవారిని కోరారు. అహమ్మదీయ నాను పూర్తి సెలవ యివ్వరలెదని, గడచిన ఏప్రిల్ 1 కి యిస్తూఉన్న జీతాలలో మార్పులేదు కొచ్చించవలసినదని వర్తకులు కోరినారు.

రాజావారి హైస్కూలులో 15 సంవత్సరాలు ఉపాధ్యాయులుగను, ఆపైన మరి 15 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయులుగను పనిచేసిన కాకిళ్లు ఉమామహేశ్వరరావుగారు పని చాలించుకున్నారు.

ధర్మవరం

బలవంత విద్యాభ్యాస విషయమై యీ మధ్య యిచటచేసిన వాకబుమీద 6-12 సంవత్సరాల యీడుగల బాలబాలికలు ధర్మవరంలో 8 వేలమంది కలరని తేలినది. వీరికి 50 మంది ఉపాధ్యాయులను సర్కారువారే జీతాలిచ్చి నియమింతురని తెలుస్తున్నది.

ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు స్థాపనకు కృషి జరుగుతున్నది.

సంగమేశ్వరంలో పరమహంస శ్రీ సచ్చిదానంద తీర్థస్వాముల ఆరాధన నవంబరు 18 న జరుగునపుడు ఆంధ్రభారత విరాట పర్వప్రవచన పరీక్షలు జరిపి బహుమతులు ఇచ్చుటకు ఆరాధన సంఘంవారు నిశ్చయించారు.

గుడ్లపల్లేరు

చెన్నరాష్ట్ర పోస్టుమెన్ల యూనియన్ కృష్ణాజిల్లాశాఖ మహాజన సభ గుడ్లపల్లేరులో ఉప్పలూరి కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగినది. ఈవిధముగా కొత్తసంవత్సరం యిన్నికలు జరిగినవి. అధ్యక్షుడు కృష్ణమూర్తి; ప్రధాన కార్యదర్శి: జి. సుబ్రహ్మణ్యం; యస్. ఆదెయ్య, పి. వేంకటరత్నం, కోశాధిపతి: వి. లక్ష్మయ్య మరి 9 మంది కార్యవర్గసభ్యులుగ ఎన్నిక అయినారు.

నరసరావుపేట

నరసరావుపేట మ్యూనిసిపల్ హైస్కూలు విద్యార్థులకు సరియైన వసతి లేనందున కొన్ని తరగతులు ఒకవేళలోను మిగిలినవి మరొకప్పుడును షిఫ్టు పద్ధతి ప్రకారం ఏర్పాటుచేసినారు.

రాష్ట్ర స్వాస్థ్యం

కలరా

నరసరావుపేటకు ఒక మైలు దూరమున్న లింగంగుంట గ్రామంలో జులై 2 వ వారంలో 6 నురికి కలరా తగిలి 2 రు మరణించారు.

పొన్నూరులో కలరా 10 మందికి తగిలి 4 నురు చనిపోయారు.

చీరాల పేరాల పరిసర గ్రామాలలో జులై 12 వరకు 37 మందికి కలరా తగిలి 19 మంది మరణించారు.

రేపల్లె తాలూకా అయిలవరం, రాజోలు, ఆరేపల్లి, ఆరుంబాక గ్రామాలలో 50 మందికి కలరా తగిలి 15 మంది కాలంచేశారు.

ప్లేగు

మదనపల్లికి 8 మైళ్ళదూరమున్న కురబలకోట గ్రామంలో ప్లేగు ఉన్నదని అక్కడినుంచి కొందరు ఈ మధ్యనే ప్లేగు వ్యాధి నుంచి విముక్తమైన మదనపల్లికి వస్తున్నారు.

కరణాలకు కిరసనాయిల్

చీరాల, జులై 12: ఆయా గ్రామాలను బట్టి మూడునాలుగు సీసాలు కిరసనాయిలు గ్రామ కరణాలకు సప్లయి చేయించమని జిల్లా కలెక్టరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లందరకు ఉత్తర్వులు పంపారు. మునసబులకు రెండేసి సీసాలనముగు ఇవ్వమన్నారు.

తెనాలి

హెచ్చుధరలకు నుప్పులు విక్రయించినారన్న నేరంలో అలపాటి దేవయ్యగారు అప్పీలు చేసికోగా జిల్లా కోర్టువారు వైలు శిక్ష కొట్టివేసి జరిమానా మటుకు భాయం చేసినారు.

ఒక పరిశ్రమకు పరిపోషణము...

కంచరపనివానిచే తయారుచేయబడిన సామానులు ప్రతి హైందవగృహములోను గౌరవస్థాన మాక్రమించియున్నవి. అనేక రకాలలో ప్రతి వంటయింటి అలంకరించు తళతళ మెరిసే నాజూకైన యిత్తడి పాత్రలు, అతిథి పుణ్యమునకు పరిశుభ్రతనునకు నిదర్శనముగానున్నవి. ఈ యన్నదాన సుంగిన, యుద్ధపు మొదటి సంవత్సరములలోను, అతడు తన ముడిలోహపు పదార్థముల నుంచి దినుసుతయిను లోహపు రేకలమీద ఆధారపడవలసియుండెను. అనేక పరిశ్రమలకు చరిదాపునవున్న పెట్టుబడుల మా ఫ్యాక్టరీని నెలకొల్పుతంతో, దినుసులు అతడైన కొద్దీ హెచ్చయిన యీ లోహపు సమస్య పరిష్కరింపబడెను. అందు యిప్పుడు యిత్తడిరేకులు, యిత్తడికడ్డీలు తదితర, పరికరాలు కావలసిన ప్రమాణములో మమ్ములను నమ్ముకొనవచ్చును. అతడు కృతజ్ఞతతో మాపుత్రూ లోహపురేకలమీద దిగువ గ్రాండును నిరీక్షించును.

IMMC

మాన్యఫాక్చరర్సు:

ది యిండియన్ మెటల్ అండ్ మెటలర్జికల్ కార్పొరేషన్,

మెట్టూరు డాం.

ఏజంట్లు:

టి.ఎన్.కే. గోవిందరాజుచెట్టి అండ్ కంపెనీ లిమిటెడ్.

498, మింటువీధి మదరాసు.

EASTERNS.

హిందు - ముస్లిం సమస్యయా? లేక జిన్నా సమస్యయా?

శ్రీ జటానబ్లభుల పురుషోత్తముగారు ఇట్లు వ్రాస్తున్నారు.

నిన్నటమా సేశము విఫలమగుటతో నొక ముఖ్యాంశము స్పష్టమైనది. భారతదేశ భవిష్యత్తు జిన్నా చేతిలో నున్నదను నంశము నేడు ప్రపంచమునకు చాటబడినది. ముఖ్యరాజకీయపక్షమైన కాంగ్రెసు సహాయనిరాకరణ పద్ధతినవలంబించుటలో భారత ప్రతిష్టంభనమునకు కారణమని యనేక పర్యాయములు ఇంగ్లీషు మంత్రి చేసిన ప్రకటనలు బూటకములని యిప్పుడు లోకమునకు వెల్లడి యైనది. పూర్వవైరములను మరచుటలో మానవులెంత యౌదార్యమును చూపుటకు వీలున్నదో యంత యౌదార్యమును చూపి కాంగ్రెసు నాయకులు వైస్రాయికి మిత్రహస్తమును చాచిరి. వైస్రాయి దానికేలబట్టుటకు తగిన సౌజన్య సౌహార్దములు గలిగియుండియు నిరాకరించుట యెంత శోచనీయమో యంత యాశ్చర్యము.

హింసామహాసభతో నిమిత్తమంత యు సంప్రదింపకయే రాజ్యాంగ ప్రణాళికను ఏర్పరచుటకు సిద్ధపడిన వైస్రాయి ప్రస్తుతము ఆకసు అందక, ఎంతమాత్రము ప్రజాబిప్రాయమును పొందకయున్న కార్యనిర్వాహకవర్గముతో పరిపాలన సాగింపధైర్యముగల రాజప్రతినిధి, దేశములో బలవత్తమ రాజకీయపక్షమున కాంగ్రెసును బలవంతముగ అణచివైచుటకు సాహసము గల ప్రభుత్వముయొక్క ప్రధానపురుషుడు, నేడు జిన్నామాటకు ఎదురాడజాలక రాజ్యాంగ ప్రణాళికను ఇంతతో విరమింపచేయుట యాశ్చర్యకరమైన విషయము.

హిందువులుకాని మహమ్మదీయులుగాని స్వేచ్ఛకంగ్యముగా నిరాకరించిన రాజ్యాంగ ప్రణాళికను దేశముపై బలవంతముగా రుద్దవలెనని యెవ్వరును చెప్పజాలరు. కాని జిన్నాగారిమాటలే ముస్లిం ప్రజానాణిగా భావించిన వైస్రాయి నర్వ్యవింతగనున్నది. దీనకు పొందని ముస్లిములనేకులున్నారను నంశమును వైస్రాయిమాట వరుసకు అంగీకరించినాడేకాని దానిని క్రియలో కన్పరుపలేకపోయినాడు. ఈ సమావేశము ప్రారంభమైనటి మొదలు అనేకులు ముసల్మానులే జిన్నా ముస్లిము ప్రజాబాహుళ్యమునకు నాయకుడుకాడని బహు విధములుగ బుజువుచేయుచున్నారు. వైస్రాయికేసిన తంగులలోను మిహజ్జగ్లలోను నిజశాస్త్రీయ్యా దీనకు పొందని ముస్లిముల బలము స్పష్టీకరింపబడినది. భారతదేశములోని అయిదుకోట్ల మెహమీనులకు జిన్నా నాయకత్వము వహింపడని యిదివరకును, ఇప్పుడును కూడ విస్పష్టముగ ప్రకటనలు చేయబడినవి. జిన్నా యెన్నడును వీనిని ఖండింపలేదు. మూటికి యేజబకిమంతికైనను జిన్నాగాయకుడుకాడని యంకెలతో బుజువుచేయబడినది. వైస్రాయ్-ఊల్-ఊలేమా మున్నగు సంఘముల పన్నిటిని నేడు వైస్రాయి తృణీకరించినట్లయినది. ఇట్లు వైస్రాయి చేత ప్రయత్నమును విరమించుట ముస్లిము జనసామాన్యమునకును అవమానకరమేయగుట స్పష్టము.

హిందూమహాసభ సిద్ధం సమావేశము విఫలము కావలెననియే కోరుచున్నను, అది విఫలమైన కారణమాత్రము మహాసభకును అవమానకరముగనే యుండవలదు. ముస్లిములీగుకును జిన్నాకును జూపబడిన యాదరబిప్రాయీత గౌరవ ప్రాముఖ్యములే సమావేశ వైఫల్య కారణముగదా!

జిన్నాను త్రోసి రాజని లీగునుండి వీలిన ముస్లిములనో, యితరపార్టీల ముస్లిములనో చేర్చుకొని కార్యనిర్వాహకవర్గం నేర్పరచి యుండినచో వైస్రాయి తాత్కాలిక కార్యసాధన చేసినవాడేకాక శాశ్వతముగా కులతత్వమునకు గొడ్డలిపెట్టు పేసెకివాడు. ఆసాహసము చూపలేకపోయినందులకే కాబోలు వైస్రాయి తప్పుతన దేయని ఋజువుగీకరించినాడు. కాంగ్రెసు ప్రెసిడెంటు జౌచార్యులతో ఈతప్పు వైస్రాయిది కాదనియు మరొకరిదనియు చెప్పుటలోని యంతరార్థము కూడనిదియే యని తోచెను. వైస్రాయి సాహసమును చూపియుండవలసినదని ఆజాదు వాచ్యముగా కూడ చెప్పియున్నాడు.

కార్యనిర్వాహక వర్గములో నే పార్టీ చేరినను, ఏపార్టీ చేరకపోయినను ప్రభుత్వ బాధ్యతను వహించుటకు కాంగ్రెసు సిద్ధముగానున్నదని కాంగ్రెసు ప్రెసిడెంటు చెప్పియున్నమాటకూడ వైస్రాయి ముందుకు రాకపోవుట కాంగ్రెసును చులకనపరచుటయే యైనది. కాంగ్రెసు దీనులలో నేపక్షము న్యాయమును అవలంబించునో వైస్రాయి నుత్తరించినట్లు స్పష్టమగుచునేయున్నది. అయినను వైస్రాయి యిట్టి వైఖరి నవలంబించుటవలన నీ ప్రణాళిక బ్రిటిషు పార్లమెంటరీ ఎలక్షనల సందర్భములో వేయబడిన యెత్తు అని నిందమోపుట సాహసమే యగును. జిన్నా అసాధ్యుడని యిదివరకే లోకమునకు నల్లడిదైయుండగా పర్యవసానమునంతరము ఆతని యాసకూల్యమునుపైనే మోపదలచిన వైస్రాయి యింత సాహసపుకి ఎందులకు చేసెనునదే మాత్రము ఊహింపశక్యమైన ప్రశ్న.

భారతదేశము పరిష్కరించుకొనవలసినది హిందూ ముస్లిము సమస్యకూ, జిన్నా సమస్యకూ యనియే నేడు తేల్చుకొనవలసిన విషయము. అది జిన్నా సమస్యయే యనుచో ఈ రెండులోనివారు స్వాతంత్ర్యమును గాంచగలరను నమ్మకమేమియు నాధారము లేదు. పరిష్కరింపవలసినది హిందూ ముస్లిము సమస్యయే యనుచో దానికనేక మార్గములు కలవు. జిన్నా వంటి యొక వ్యక్తిచేతిలో భారతదేశ భవిష్యత్తునుంచుట నలుబదికోట్ల భారతీయుల యాలోచన శక్తికిని అవమానమే కాని మరొకటికాదు. ప్రపంచములో నెక్కడనులేని యీ యేకవ్యక్తి పరాయణత మనదేశములో నింకను నెంతకాలముండునో యనవలదియే నేడు ప్రజాస్వామ్య సిద్ధాంతములయందు విశ్వాసమున్నవారిని బాధించుచున్న యంశము.

జిన్నా పద్ధతిపై నీ ప్రణాళికా శాకన బ్రద్దలు కొట్టించుటలో వైస్రాయి త్రోసుగ వెనలు ఎంతవరకు జాగ్యమో, బ్రిటిషు ప్రభుత్వమున కంతవరకు భాగ్యతగలదో కూడ తెలియవలసి యున్నది.

Children's THROATS NEED SPECIAL PROTECTION IN COLDS

చిన్నపిల్లలు ముఖ్యంగా జలుబు. దానివల్ల యేర్పడు దగ్గు, కొంతురాచుకొనుట, ముక్కులు బిగియుట మొదలగు అవస్థలకు శీఘ్రంగా లోనగుదురు. జలుబు చిహ్నాంకన ఒడటంరోజే. టుసనాల్ వాడుము అది నిరపాయకరమైన అమోఘమగు చికిత్స. దాని చిన్నగూడా చిన్నపిల్లలకు యిష్టంగావుండును

TUSSANOL for COUGHS

MARTIN & HARRIS LTD., CALCUTTA

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు



నెం. 61228 నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ బోను గెజెటెడిమ్మిలో తయారుచేయబడిన కాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటివారు ఆర్డర్లు పంపుటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— సి. పి. నరసిమ్హులు నాయుడు,

పరాపు వ్యాపారం, పెద్దబజారు. తిరుచినాపల్లి.

బయమెందుకు

చందులేనేలేదన్న మహాత్ములు, సర్వ జేశ. సర్వ.

సర్వవ్యాధులకు:—

"లెప్పర్ క్యూర్"

రూపమాపి సంపూర్ణారోగ్యం సమకూర్చుతుంది!!

లక్ష్మీ & కో (రిజిస్టర్డు) H. O. వాత్తలు K S

బ్రాంచి 2/135, బ్రాడ్వే, పో బా నెం 137, మద్రాసు

గుడ్డల సరఫరాలు

అందమైన నాణ్యతకు రకాలు, 'ఫ్యాన్సీ' రకాలు గుడ్డ తయారు చేయుటకు దగ్గింపు బడుతున్నది. విస్తారంగా ఉపయోగకరంగా వుండే కొద్ది రకాలలో మాత్రమే ఎక్కువగా బట్టలు ఇప్పుడు మిల్స్ (మిల్సు) యంత్రశాలలు తయారు చేస్తున్నాయి.

ఈ కొద్ది రకాలు తయారు చేయడం ఏర్పాటుకి అంగీకరించి ప్రస్తుతం ఉన్న బట్టల ఇబ్బంది తప్పుటకు సహాయం చేయండి. ఇంకో మూడు నెలలవరకు అడలు బట్టలకొనకుండా వుంటే, మీకంటె దీనవాళ్ళకి వారికి సహాయకరంగా వుంటాయి. ఇప్పుడు మీరు కొనితీరాలి అంటే, మీ ప్రస్తుత ఆవశ్యకతలకి మాత్రమే కొనండి.

CONTROL

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు న్యూఢిల్లీ వారిచే ప్రచురింపబడింది.

A A A 347.

పొడుగుగా పెరుగుటకు

16 రోజులలో 1 మొదలు 4 అం॥లవరకు ఎక్కువ పెరగవచ్చును. గ్యారంటీ ఇవ్వబడును. మీరు పొట్టగావున్నారండి. మీశరీరంలో 200 పెరుగుదుగ్రంధులు పనిచేయడంలేదని తాత్పర్యము. టాల్సుపైన్ శాస్త్రీయప్రక్రియ. ఈ గ్రంధులను క్రమపరిచి 16 రోజులలో మీ యెత్తును పొడిగించును.

టాల్సుపైన్ బిళ్లలు ఇంగ్లండులో ఒక గొప్ప లేబరేటరీలో తయారుచేయబడినవి. ఆ విధానము వైద్యులందరు తెలిసికోవచ్చును. రోజుకు 2 బిళ్లలు పంచున 16 రోజులు తీసికొనుడు. అంగుళాలు అంగుళాలుగా మీయెత్తు హెచ్చుతున్నట్లు గమనింపగలరు. అనేకమంది యీ గ్రంధుల ఆహారమువల్ల యేర్పడిన పరిణామములకు ఆశ్చర్యపడ్డారు.

టాల్సుపైన్ గ్రంధుల ఆహారపు ప్రతి ప్యాకెటుతో గ్యారంటీ పనబడును.

ఇతర అనుకరణాలు రీసికోవద్దు. టాల్సుపైన్ Talspine పేరు చూచి తీసికొనుడు. ఖరీదు ప్యాకెటు రు. 5-8 పోస్టేజి ప్యాకింగు రు. 1/- అదికము.

రోజూ ఎక్కువ ఆర్డర్లతోపాటు అయాచితమైన అనేక యోగ్యతాపత్రాలు వస్తున్నవి.

MADE IN ENGLAND
TALSPINE
GLAND FOOD TABLETS
423 NAS

డిస్ట్రిబ్యూటర్లు:
ది బ్రిటిష్ ప్రేడింగ్ కంపెనీ,
నవాబ్‌బిల్డింగు, తామస్ కుక్ అండ్ సన్సు లిమిటెడ్ యెదుట
Dept (A-M.)327, హారన్‌బీరోడు, బొంబాయి

త్రిపురజీవమృత్యుంజయప్రసాదము

జీవశక్తి కోల్పోయి, ప్రాణకుహరములయిట్టి లోలోపల కృశించి, ఆస్థిపంజరములపాలిటి సంజీవనిదైన

జీవని

శీఘ్రపరిపోషణాభివృద్ధి చురుకుదనాభివృద్ధి అయిన మా

జీవని

శరీరమునకుకాంతి, బుద్ధికి వికాసము చిత్తమునకు స్థైర్యము నిచ్చు

వటప్రసాదము. సీసా రు. 2/8

శ్రీమృత్యుంజయఫార్మసి
బెజవాడ

Printed, Printed & Published by S. Simhadri Prasad, at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street G. T. Madras.

ఉత్తర విశాఖలో మలేరియా

ఇంకా తీవ్రంగా ఉన్నది

డా॥ పాలకోడేటి గురుమూర్తిగారి ప్రకటన

రాజమండ్రి, జూలై 19: "మలేరియా కొన్నిప్రాంతాలలో కొద్దిగా తగ్గినను మొత్తంమీద యింకను తీవ్రంగానే ఉన్న"దని డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారు ఉత్తర విశాఖజిల్లా అనారోగ్యపరిస్థితులనుగురించి ఆంధ్రపత్రిక విలేఖరితో ముచ్చటిస్తూ యిలా చెప్పారు:

కడుపులో బల్లపెరిగే జబ్బులు చాలా ఎక్కువగా ఉన్నవి. పుళ్లు, కురుపులు పలన జనులు చాలా బాధపడుచున్నారు. కొత్త చికిత్సాశాలలను స్థాపించవలెను. ఇప్పటున్న చికిత్సాశాలలను 1946 మార్చి ఆఖరువరకు నిర్వహించవలెను. రోగులను ఆస్పత్రులకు చేర్చుటకు ఏర్పాట్లు చేయవలెను.

ఈ నెల మొదట్లో సర్కారువారు ఉచిత భోజనశాలలు ఎత్తివేశారు. ఇలా ఎత్తివేయుట ప్రజల దురదృష్టము. ఈ అభాగ్యులను 'చార్జి కిచెన్సుకు' తీర్చుటకు ఏర్పాట్లుచేసి, నడుపలేని వారికి తగు సౌకర్యము గల్గించవలెను. లేనిచో వారు జబ్బుపడుటే కాక చుట్టుపక్కల వారికి బాధ కలిగింతురు. (ఫామిన్‌కోడ్ ప్రకారము పనిచేసేవారికి పెట్టిన భోజనశాలలను చార్జి కిచెన్స్ అందురు)

ఉచిత భోజన శాలలలోను, చార్జి కిచెన్స్‌లోను భోజనం చేసేవారలకు నూలు తీయుట, తాడుపేనుట మొదలైన పనులు నేర్పవలెను.

నీటి యిబ్బంది ఎక్కువగాఉన్నది. సర్కారువారు వెంటనే శ్రద్ధ చేయవలెను.

పల్లెవారు వలలు తయారు చేసికొనుటకు నూలు సప్లయి చేసినచో స్వయంగా బతక గలరని గురుమూర్తిగారు తెలిపిరి.

గుంటూరు జిల్లాలో ఆహారపంపకం

ఈ జిల్లా మెట్టప్రాంతములలో ఆహార పరిస్థితి అసంతృప్తికరంగా ఉంది. ఏటా జూనునుంచి అక్టోబరువరకూ ఆహారలేమి ఏర్పడుతూ ఉంటుంది. ధాన్యం పంపక విధానం సరిగ్గా లేనందున ఈప్రాంతీయుల ఇక్కట్లు తొలగలేదు. గుత్త వ్యాపారం వల్ల దొంగబజారు వృద్ధిఅయింది. మధ్యవర్తుల తొలగించి సహకారసంస్థలద్వారా పంపకం ఏర్పాటు చేయుట అవసరం. ప్రస్తుతం 60 గ్రామాలకుమాత్రం సెంట్రల్ కోఆపరేటివు స్టోర్సుద్వారా సప్లయి అవుతూ ఉంది. పరిస్థితులు కొంతవరకే బాగుపడినవి. బియ్యంబస్తా 25 రూపాయలకు పెరిగింది. ఇందుకు పూర్తిగా రద్దు కాని మధ్యవర్తి వ్యాపారమే. అసలు యావత్తు వ్యాపారమూ సహకారస్టోర్సు ద్వారా జరిగితే ఏబాధా ఉండదు. అధికారులు ఆ విధంగా చేస్తారని ఆశిస్తున్నాను అని గుంటూరుజిల్లా ప్రజాఆహారసంఘ సహాయ కార్యదర్శి కనగాల కుటుంబరావుగారు వ్రాస్తున్నారు.

డోనేపూడి రైతులు కొందరు తమ మెట్టభూమిని పల్లపుసాగుకు ఉపయోగింప అనుమతి కోరుతూ జిల్లా కలెక్టరుకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు అర్జీలు పెట్టినారు. మూడు మాసాలైంది. జవాబులేదు. ఆ భూమిలో ఇంతవరకు ఏపైరూ వేయలేదు. ఇది అధికాహారోత్పత్తికి తోడ్పడుట అసూనా యని వెనిగండ్ల సత్యనారాయణగారు ప్రశ్నిస్తున్నారు.

చీరాల పాఠశాల అధికారులు అదనపు కుటీరముల నిర్మించుటకు కొత్తగా చేరవచ్చిన ప్రతివిద్యార్థినుండి 10 రూ॥ లు వసూలు చేస్తున్నారు. న్యాయంకాదు. ఈ భర్చును జిల్లాబోర్డువారే భరించాలి. గత సంవత్సరం అలా చేసినారు. అని గుంటూరు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు వి. గోపాలరావుగారు వ్రాస్తున్నారు.

సాగుసౌకర్యాలు

నుదికొట్టూరు తా॥ రామాపట్నంలో కొరువుకింద 55 ఎకరాలు సాగు అవుతూ ఉంది. ఆరేళ్లక్రితం మరమ్మతు చేసినారు. తూర్పు అలును తగ్గించి పడమట అలును ఎత్తు చేసినారు. నీరు అంతా తూర్పు అలునువ్వాళ్ళి వెళ్లునలై పొలాల ముంచి వేస్తున్నది. పైరు నిలవకపోవడమేగాక ఎరువు సైతం ప్రవాహంబడి కొట్టుకు పోతున్నది. అధికారులు సెంటు నీ నిర్వతీసుకొని వెళ్లునను అరికట్టాలని తా. కౌం. అసెంబ్లీ కార్యదర్శి ఆర్. సూర్యనారాయణగారు వ్రాస్తున్నారు.

కి॥ శే॥ భాస్కర్ల ఈశ్వరుడు

భాస్కర్ల ఈశ్వరుడుగారి మరణమునకు చింతించుచు, వారి కుటుంబమునకు సానుభూతి తెల్పుచూ, వారి దేశసేవ సంఘసంస్కరణ అభిలాష కృషిని ప్రశంసిస్తూ మాంటి బాపినీడు, యామినీ పూర్ణ తిలకమ్మ, పి. సత్యనారాయణరావు (కాకినాడ) గుంటూరు నాగభూషణం (పెదపులివర్రు) గార్లు విడివిడిగా ప్రకటనలు చేసినారు.

కాకర్ల ఖూనీ కేసు

ముద్దాయిలకు శిక్షలు

కర్నూలు, జూలై 19 కంధం తాలూకా కాకర్ల గ్రామ మునసబు పిచ్చిరెడ్డి 1944 అక్టోబరులో నలుగురు చంపినారన్న నేరము విచారించి సెషన్స్ జడ్జి ఆర్. శివరామకృష్ణన్ గారు మొన్న తీర్పు చెబుతూ ముద్దరికి ఉరిశిక్షయు, ఒకనికి ద్వీపాంతర వాస శిక్షయు విధించారు.

రావూరి ముంగి రంగన్న, తలారి చిన్న చెన్నయ్య, ఉప్పర పిచ్చన్న, చిలక చిన్న నాగన్న అనువారు కాకర్ల గ్రామ మునసబును చంపినరని పోలీసువారు చార్జీపెట్టిరి. వీరిలో 3-వ ముద్దాయి ఉప్పర పిచ్చన్నకు ద్వీపాంతరవాస శిక్షయు, మిగిలిన 3 గురికిని ఉరిశిక్షయు జడ్జీ విధించారు.

4-వ ముద్దాయి చిలక చిన్న నాగన్న, కాకర్ల గ్రామం కల్లుకాణమును ప్రతి సంవత్సరం వేలంపాటలో తీసుకునేవాడు. 1,2 ముద్దాయిలనూ, కేశవులు అనే మరొకనిని తనతో భాగస్థులుగా చేర్చుకునేవాడు. 1944 సంవత్సరం యిజారా పోటీలో కేశవులు తన కుమారుని, 4-వ ముద్దాయికి పోటీనిలిపి, రు 18 లు ఉన్న అండిని రు 59 లుకు హెచ్చించినాడని, 4-వ ముద్దాయికి కేశవులుపై పగసాధించే బుద్ధి పుట్టెను. అతనికి మిగిలిన 3 గురు ముద్దాయిలును అండగా నుండిరి. అక్టోబరు 1 న కేశవులు కుమారుడు (4-వ ముద్దాయితో పోటీపేసినవాడు), యాడిగతో పుంటిడికల్లు తేబోవుచుండగా గ్రామ దేవళం వద్ద ఉభయపక్షాలవారును కలహించి కొట్లాటకు దిగినారు. అప్పుడు అక్కడ గ్రామ మునసబు పిచ్చిరెడ్డి, ఇద్దరు పోలీసులును ఉండిరి. గాయాలు తగిలిన కేశవులును బండిలో వేసుకొని పిచ్చిరెడ్డి కంధం పోలీసు స్టేషనుకు రిపోర్టు చేయపోవుచుండగా ముద్దాయిలు ముందుగానే పోలీసు స్టేషనుకు పోయి రెండవ ముద్దాయికి గాయాలు తగిలినట్లు తెలుపుకున్నారు. గ్రామంలోని కలతలను మునసబు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకు తెలిపి కేశవులను చంపయత్నించుచున్నారని చెప్పెను. సబ్ ఇన్‌స్పెక్టరు యిరుకక్షులవారిని చార్జిజేసెను. అక్టోబరు 24 న మేజిస్ట్రేటుకోర్టు సమ్మన్సును ఇద్దరు పోలీసులు కాకర్ల గ్రామానికి తీసికొని రాగా మునసబు తలారి సాయంతో కేశవులుకు, అతని కుమారులకు సమ్మన్లు అందించెను. ముద్దాయిలు నలుగురును కనబడనందున పోలీసువారు సమన్లను మునసబు వద్దనే వదలి ముద్దాయిలకు యిచ్చివేయవలెనని చెప్పి వెళ్ళిపోయినారు. సాయంత్రం మూడు నాలుగుగంటలకు 4 వ ముద్దాయి ఇంటిలోనుండగా మునసబువెళ్లి సమ్మనుయిచ్చినందున కోపించి తిట్టెను. తన్ను ముద్దాయిగా నేర్పించినది మునసబేనని తలంచి, ఉప్పరిహానితోటకుపోయి చిన్నబ్బి, నీలన్నలతో మునసబు తిరిగి వస్తూఉన్న సమయంలో యీడిలవాసు వద్దగల మిగిలిన ముద్దాయిలతో కలిసి మునసబుపైన పడి చంపివేశారు. అప్పుడు 1, 2 ముద్దాయిలవద్ద కత్తి, బాకులు ఉండెను. 3, 4 ముద్దాయిలు వెనుకనుంచి 'నరకండి,' 'నరకండి' అని కేకలువేసిరి. ఒకటో ముద్దాయి దెబ్బకు పిచ్చిరెడ్డి కిందపడి దొర్లుచుండగా రెండో ముద్దాయి ఇష్టంవచ్చినట్లు బాకుతో పొడవడమేగాక, పిచ్చిరెడ్డి రెండు చేతులను గట్టిగా పట్టుకోగా, ఒకటో ముద్దాయి కత్తితో పిచ్చిరెడ్డి గొంతు కోసివేసెను. పిచ్చిరెడ్డితో నున్న యిద్దరును ప్రాణాలకోసం పారిపోగా ముద్దాయిలు నలుగురును వారిని తరుముకొని గ్రామం దగ్గఱకు వచ్చారు. ఈ ఉదంతమును మరి ఇద్దరు స్వయంగా చూచారు. ఇదీ ప్రాసిక్యూషన్ కథనము.

ముద్దాయిలు తాము నిర్దోషులమన్నారు. పిచ్చిరెడ్డి తమ స్నేహితుడనియు, సాక్షులు తమపై గిట్టక తప్పుడు సాక్ష్యం చెప్పినారనియు తెలిపిరి.

పిచ్చిరెడ్డికి 16 గాయాలు కలిగించి పగటిపూట చంపినది చూడగా ద్వేషం వల్లనే సంధించి యుండవలెనని ఋజువు చున్నదని జడ్జి తీర్పులో ఇలా చెప్పారు. గ్రామదేవళంవద్ద జరిగిన కొట్లాటలో మొదటి ముగ్గురు ముద్దాయిలును ఉన్నట్లు వారి వాఙ్మూలములవల్లనే రుజువగుచున్నందున 4 వ ముద్దాయికి వీరు అనుచరులని స్పష్టమౌతున్నది. ఖూనీకి 4 వ ముద్దాయే ఏర్పాటుచేసి ఇతరులను కలుపుకున్నాడు. 3 వ ముగ్గాయి చేతిలోనూ త్రిశూలం ఏ ఆయుధమును లేకపోగా ద్వీపాంతరవాసశిక్ష విధించి మిగిలిన ముగ్గురికిని ఉరిశిక్ష వేశారు.

ఆగస్టు 9 ఉత్సవాలు

రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గం ఏలూరు నిర్ణయమును అనుసరించి ఆగస్టు 9 న స్వాతంత్ర్యోద్యమ తృతీయ వార్షిక ఉత్సవములను రాష్ట్రమంతటా జరిపి వీరుల స్మరణ చేయవలసిందని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వి. యల్. సుందరరావుగారు యువజనుల హెచ్చరిస్తున్నారు.

కడప మ్యునిసిపల్ నివేదిక

కౌన్సిల్‌వారి విమర్శ

కడప, జూలై 15: కడప మ్యునిసిపల్ కౌన్సిల్ నిన్న పి. శేషయ్య శ్రేష్ఠిగారి అధ్యక్షతన సమావేశమైనది. 1944-45 సాలీనా పరిపాలన నివేదికను గురించి సభవారు చాలసేపు చర్చించినారు. చివరకు యస్. శ్రీనివాసాచార్యులుగారు సూచించిన యీ విమర్శ దీర్ఘ సభివారు నివేదికను ఆమోదించినారు.

విమర్శ

మ్యునిసిపల్ పరిపాలన వ్యవహారం రానురాను చెడిపోతూ ఉండటం విచారకరము. గోడ్డు ఏమీ సుష్ఠుగాలేవు. వాటిని గురించి చెప్పేవారు జాయింటు సమాధానంగా లేరు. మ్యునిసిపల్ అధికారులకు సభ్యత లేనందున పారిశుద్ధ్యం ఏమీ బాగులేదు. పాఠశాలల భవనములు మెదలైన మ్యునిసిపల్ కట్టడములు మరమ్మతులు లేనందున బాగులేవు. 1943-50 సంవత్సరాలకు తలలెట్టిన ఇళ్లపన్ను రివిజన్ కౌలాతీతముగ అసంతుష్టిగ జరిగినది. అధికారిగ్లు పునరాలోచనచేసి దీనికంతకు చోటువు.

మామూలు ప్రకాశం హిందీ తరగతులు మ్యునిసిపల్ ఉన్నత పాఠశాలలో సాగించవలెనని కౌన్సిల్‌వారు తీర్మానించారు.

ముప్పాళ్ల

గ్రామకైతు కాంగ్రెస్‌వారు గతవారం రోజులుగా నడుపుచున్న వనమోజాం పాఠశాల జయప్రదంగా సాగుతూఉంది.

కీ॥ శే॥ పోకల గోవిందరావు

రాజమండ్రి, జులై 20: శ్రీ పోకల గోవిందరావు నాయుడుగారు నిన్న-సాయంత్రం కాలంచేశారు. వీరి వయస్సు 57. వీరు పూర్వం తూర్పుగోదావరి జిల్లా బోర్డు అధ్యక్షులుగన, రాజమండ్రి మ్యునిసిపల్ చైర్మన్‌గను పనిచేశారు. మద్రాస్ శాసనసభలోను, ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్‌లోను సభ్యులుగా ఉండేవారు. గుండెజబ్బువలన, ఉబ్బురోగం వలన మరణించారు.

కీ॥ శే॥ వరదారామమూర్తి గారు

రాజమండ్రి, జులై 22: శ్రీ వరదారామమూర్తిగారు 18 న కాలంచేశారు. వీరి వయస్సు 45. ఇంపీరియల్ ప్రెస్సు యజమాని. అనాగ్రేసర సంస్కారవంతుడు. స్వంత ఖర్చుమీదను చేయించేవారు. వీరి గౌరవార్థం నిన్న బజారు కట్టివేశారు. తుదియవలన మరణించారు.

మదరాసు రేడియో

జూలై 25 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30. సా॥ 6-50 పి. యస్. గోవిందస్వామిపిళ్ళ (నాగస్వరం) మ॥ 1.0సా॥ 5.30 యల్. డి. హోలాస్కావన్ మ॥ 2-10; రాజాజగన్నాథ దేవవర్మ (పిడేలు) మ॥ 2.30 యస్. వి. కృష్ణమూర్తి సా॥ 7.15 రా॥ 6-15 యస్. ఏ. సుందరం రా॥ 10.0 టాప్ రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2-6: తెలుగులో వార్తలు. సా॥ 7.0 షబ్ ఇ బరత్ అనే ముస్లిం ఉత్సవంగూర్చి తెలుగులో కబీర్‌షా ప్రసంగం. సా॥ 7.45 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0 కే. రంగమ్మ సా॥ 6.0 యం. సుబ్బయ్యమొదల్యారు రా॥ 8.0 తమిళనాటకం. రా॥ 10.0 యూరోపియన్ సంగీతం 8 కార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 23:

వేడుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిలీవరీ సెప్టెంబరు 77-0-0 78 0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్సుటాక్సుతో సహా) రు. 169-0 0 170-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 20-10-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: కెండోరకం కొరడాచేర 95-0-0: 105-0-0: అముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 195-0-0. తెల్కెర: కాన్పురు 52-6-1 53-0-4

బంగారు: పెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (విల్లరధర) 54-2-0 పెట్లా బంగారు తులం 79 2-0. నీమపెండి తులము 100-కి (కెడి) 138 8-0 తులం పెండి 1-కి 1-7 0.

నూలుధరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు - నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. తామరేసు (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొబారి మెదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కొబ్రిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 32-8-0.

ప్రకాశం నిధి

విశాఖ జిల్లా కాంగ్రెసు ఏర్పాటు చేసిన ప్రకాశంనిధికి విరివిగా విరాళము లివ్వవలసిందని ఆంధ్ర యువజనులకు యువజనకాంగ్రెసు అధ్యక్షులు వి. యల్. సుందరావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కుష్ఠు వ్యాధి

నిశ్శేషముగా నయమై ఆరోగ్యము కలిగినది

ఈ మందు 6 మాసాల్లో మాత్రమే వాడబడెను

భ్రమరమారి నిజముగా సిద్ధామృతము

సిద్ధమండి నుండి ఒకరు వ్రాసిన యీ దిగువ లేఖను చదివినచో, కుష్ఠువ్యాధి పీడితులు యేమాత్రము దిగులుపడ నవసరము లేదు. వారి వారి శరీరతత్వములనుబట్టి యీ భయంకరమైన వ్యాధి స్వాధీనమైనంతే అచిరకాలములోనే నిశ్శేషముగా నయముకాగలదు.

"భ్రమరమారి లేపాయము-తైలము-ఇంజక్షనులు నా కుటుంబ పరివారములో నొకరికి దాదాపు ఆరుమాసములవరకు ఉపయోగించి నాను భయంకరమైన కుష్ఠురోగము నిశ్శేషమైనది. ప్రస్తుతము రోగి మంచి ఆరోగ్యము సుభముగానున్నారు. భ్రమరమారి కుష్ఠురోగులకు సిద్ధామృతము వంటిదని నాకు నమ్మకమైనది."

(సం) కైబాల్యోరాతు-సిద్ధిఖండి.

కుష్ఠువ్యాధితో బాధపడుచున్నవారు వారి వ్యాధిలక్షణము లన్నియు పూర్తిగా తెలుపుచు దిగువ చిరునామాకు వ్రాసినచో, తగిన సలహాయున్ను ఔషధమున్ను పంపబడును.

రాజవైద్య బి. యస్. రావుగారి
గంజాం ఆయుర్వేదిక్ ఫార్మసీ
బరంపురం.



జిల్లా ఏజంట్లు కావలెను.

శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలివారి

తారాశశాంకము నాటకము

"హెచ్.ఎం.వి." రికార్డులు

N. 18770-5

హెచ్. ఎం. వి. గ్రామఫోన్ వ్యాపారు లందరియొద్ద దొరకును.

"హిస్ మాస్టర్స్ వాయ్స్"

గిల్‌బర్టుస్ అతిమూత్ర నివారిణి

ప్రపంచ ప్రసిద్ధిజెందిన "Gilbert's Diabetes Cure" (గిల్బర్టు డయాబెటిస్ క్యూర్) యిపుడు యిండియాలో దొరకును. అతిమూత్రవ్యాధికి యిది సిద్ధౌషధమని గొప్ప వైద్య శాస్త్రవేత్తలు అంగీకరించియున్నారు. మూత్రములో చక్కెరను కేర నీయక జబ్బు యెంత కఠినమైనదైన యెంత పురాణమైనదైనా, వెంటనే గుణపరచును. ఇపుడే అమూల్యమైన యీ ఔషధమును ప్రారంభించి, దానివల్ల యేవిధముగా ఆరోగ్యము, జీవితము పెంపొందునో గమనించుడు. ఖరీదు సీసా రు 10/-లు. పక్షంరోజులకు సరిపోవును. పోస్టేజీవేరు. ఇండియా అంతటను అమ్మబడును.

ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్, మదరాసు.

మీ భావి జీవితాన్ని సౌభాగ్యవంతం చేసుకోడానికి ఇదే సమయము. ఈ క్రింది వృత్తులలో ఇప్పుడే టెక్నికల్‌గా తరిఫీదును ఉచితముగా పొందండి. శాంతి సమయంలో ఈ తరిఫీదును పొందడానికి వందలకొలది రూపాయలు ఖర్చుచెయ్యాలి. ఇండియా ప్రభుత్వపు టెక్నికల్ ట్రెయినింగు స్కీము మీవంటివారి కోసమే ఉద్దేశించబడింది. తరిఫీదు కాలములో మీకు తగినంత స్టయిపెండు ఇవ్వబడుతుంది. ఇక, తరిఫీదు కాలము పూర్తి అయిన తరువాత ఇండియా రక్షణశాఖలో మంచి జీతంగల టెక్నికల్ ఉద్యోగం ఇవ్వబడుతుంది. మీ నైపుణ్యం, అనుభవం యుద్ధానంతరము సివిల్ పరిశ్రమలలో తప్పనిసరిగ మంచి ఉద్యోగాన్ని ఇప్పించగలవు.

నేడే చేరి మీ అదనాలాన్ని వృద్ధిచేసుకొండి

(ఎ) వడ్రంగి, కమ్మరి, లైన్స్‌మన్, మోల్డర్స్ ఇత్తడి రాగి పనివారు. వెల్డర్లు.

(బి) తాపీ పనివారు, పల్కు వైజర్లు.

చేరుటకు యోగ్యతలు

వయస్సు. 17½ నుంచి 30 సంవత్సరములు.

పైన (ఎ)లో తెల్పబడిన పనులలో చేరుటకు తమ స్వభావంలో తగినంత విద్యవుండాలి. అంకెలు మొదలైనవి చదువుట, వ్రాయుట తెలియాలి.

(బి) వృత్తులలో చేరుటకు విద్య అక్కరలేదు.

పూర్తి వివరములుగల ప్రాస్పెక్టస్‌కు ఈ క్రింది చిరునామాలకు ఇప్పుడే వ్రాయండి

ప్రొవిన్షియల్ పబ్లిసిటి అండ్ రిక్రూటింగు ఆఫీసరు,
టెక్నికల్ ట్రెయినింగు స్కీము,
C/o సెషనల్ సర్వీస్ లేబరు బ్రిజ్యూగల్,
సుందర్ మహాల్, కెథిడ్రల్ P. O. మద్రాసు.

A A A 1057